4 16.5

ప్రబుద్ధాంధ్ర

సచిత్రమాసపత్రిక



విడిసంచిక రెండు అణాలు ౬ ౧౧ సంపాదకుడు

సంవత్సర చందా రూపాయి

విరాళములు

సంవత్సరచందాలవల్ల మాత్రమే ప్రబుద్ధాంధ్రను నిర్వహించడం చాలా కష్టంగా వుంది. ఈసంగతి గమనించి, ఆంధ్రజాతీయవికాసం కోసం ఉత్కంఠులై వున్న ఔదార్యవంతులు ఉత్సాహపరిమితాలైన విరాళాలు దయచేస్తూ మాకు చాలా ఆసరా అవుతున్నారు. అలాంటివా రింకా యెందరో వున్నారు. వారి సాయాని కెదురు చూస్తున్నాము.

ఈనెలలో ప్రబుద్ధాంధ్రను సత్కరించినవారు:—

౧. స్థానం నరసింహారావుగారు, తెనాలి
మొదటి వాయిదా ౧౦-౦-౦

౨. కే. వేంకటాద్రిగారు, తెనాలి
మునిసిపల్ కమిషనరు, తిరుపతి ౫-౦-౦

అభ్రకభస్మము

ఇది శరీరదార్ఢ్యము, వీర్యవృద్ధి, బుద్ధిసూక్ష్మత కలిగించును. క్షయ, ప్రమేహములు హరించును. మధుమేహమునకు ప్రత్యేకౌషధము. దగ్గు, శ్వాస, తాపము తగ్గించును. అనుపానభేదములతో అనేక రోగములకు వాడవచ్చును. తులము ౨-౦-౦

లోహభస్మము

రక్తవృద్ధి, బలము, తేజస్సు కలిగించును. ఉబ్బు, (వంపు) పాండువు, అస్మారం, శూల, అజీర్ణము, గుల్మవ్యాధులు తగ్గించును. అనుపానభేదములతో అనేకరోగములమీద వాడవచ్చును తు, రు ౪

గంధర్వఫార్మసీ, ఇన్నీసుపేట, రాజమండ్రి.

చరకసంహిత

చికిత్సాస్థానము మాచే ఇదివరకు ఆంధ్రీకరింపబడి యిపుడు ద్వితీయ ముద్రణమగుచున్నది. మిగిలిన ఆరు స్థానములను ఆంధ్రీకరించి, స్థానషట్కమనే పేరుతో ఒకే పుస్తకరూపమున ప్రచురించితిమి. గ్రంథములన్నియు కొలదిదినముల క్రిందటనే తయారైనవి. వెంటనే ఆర్డరిచ్చువారికి తగినసౌకర్యముగా లభింపగలవు. చరకసంహిత నంతను నేనే పూర్తిగా ఆంధ్రీకరింపదలచి మిగిలిన సూత్రస్థానమునుగూడ ఆంధ్రీకరించి కొద్దిరోజులలోనే ప్రచురింపబోవు చున్నాడను. గ్రంథము పూర్తి కాకుండా ఆర్డరిచ్చువారికి తగుసౌకర్యములతో లభింపగలదని అందరికి తెలిసిన విషయమే. మా యితరపుస్తకములును, మా 250 రకముల మందులును ఎల్లప్పుడును సిద్ధముగా నుండును.

ఆధునికాంధ్రవాఙ్మయం—తరవాయి

నరహరిశెట్టి వెంకటరత్నంగారివి

ఆంధ్రహృదయము	౦	౮	౦

మంగిపూడి వేంకటశర్మగారివి

ఘుట్టుకత	౦	౮	౦
నిరుద్ధభారతము	౦	౬	౦
శాలివితంతువిలాపము	౦	౬	౦
భీష్మునిచరిత్ర	౦	౧౨	౦
సాధుసంజీవనము	౦	౮	౦
కోయిలపాటలు	౦	౬	౦
వీరమతి నాటకం	౦	౧౨	౦
సహకారవిజయం	౦	౧౨	౦

కర్లపాలెం కృష్ణారావుగారివి

వివేకానంద నాటకము	౦	౧౨	౦
మల్లెపూలు	౦	౧౨	౦
వ్యాసమంజరి	౦	౧౨	౦
ఆంధ్రదేశము మొదటిభాగం (యూనివర్సిటీ పోటీకి వెళ్లిన నవల)	౦	౧౨	౦
ఆంధ్రదేశము మొదటిభాగం (యూనివర్సిటీ పోటీకి వెళ్లిన నవల)	౦	౧౨	౦

పెనుమర్తి వేంకటరత్నంగారివి

రత్నాపణము (ఖండకావ్యాలు)	౦	౮	౦

త్రిపురనేని రామస్వామిచౌదరిగారివి

సూతపురాణము ద్వితీయాశ్వాసము	౧	౦	౦
సూతపురాణము ద్వితీయాశ్వాసము	౧	౦	౦
సూతపురాణము చతుర్థాశ్వాసము	౧	౦	౦
కురుక్షేత్ర సంగ్రామము	౧	౦	౦
శంబుకవధ (ఉత్తరరామచరిత్ర)	౦	౧౨	౦
కుప్పుసామిశతకము	౦	౨	౦
వివాహవిధి	౦	౧	౦

ఆంధ్ర శేషగిరిరావుగారివి

కేయూరబాహు చరిత్రము (వచనము)	౦	౮	౦

బొడ్డు బాపిరాజుగారివి

విపంచి (ఖండకావ్య సంపుటి)	౦	౪	౦

వివేకవర్ధనీ గ్రంథమాలవారివి

మధుమురళి (ఉమర్ ఖయ్యాం)	౦	౧౨	౦
అంపశయ్య (నాటకము)	౧	౦	౦
పాండవాంకురము (నాటకము)	౧	౦	౦

ఓరుమళ్ల అచ్యుతరావుగారివి

విజయనగరసామ్రాజ్యమందలి ఆంధ్రవాఙ్మయచరిత్రము	౨	౦	౦

విశ్వసాహిత్యమాలవారివి

లియో టాల్‌స్టాయి	౦	౩	౦

బెజవాడ సరస్వతీ బుక్ డిపోవారి, స్వంత ప్రచురణములు

ఆంధ్రదేశమందు ప్రదర్శింపబడు నాటకరత్నములు

	రు.	అ.
సతీ సక్కుబాయి సో॥ రా	0	12
శ్రీ కృష్ణతులాభారము ము॥ సు	1	0
సత్యహరిశ్చంద్రీయము బ॥ ల॥	1	0
బుద్ధిమతీ విలాసము డిటో	1	0
రంగూన్ రౌడీ సో॥ రా॥	1	0
ధరణికోట డిటో	1	4
సతీ అనసూయ డిటో	1	0
గంగావతరణము డిటో	1	0
మహాభక్తవిజయము డిటో	1	0
ద్రౌపదీ వస్త్రాపహరణం ము॥ అ॥	1	0
సావిత్రి శ్రీ॥ స॥	1	0
చింతామణి కా॥ నా॥	1	0
మధుసేవ డిటో	1	0
పత్నీప్రతాప్ అనసూయ సో॥ అ॥	1	0
రాధాకృష్ణ పా॥ ల॥	0	12
పాదుకాపట్టాభిషేకము పా॥ ల॥	1	4
జయంతజయపాలము ఆ॥ స॥	0	12
కృష్ణలీల బళ్లారి కె॥ సు॥	1	4
రామదాసు డి॥ గో॥	1	0
రసపుత్రవిజయం ఇ॥ య॥	1	0
రాణాప్రతాప్‌సింగు డిటో	1	0
చంద్రగుప్త సం॥ శి॥	1	0
దుర్గాదాసు జం॥ శి॥	1	4
రాణాప్రతాప్‌సింహ డిటో	1	0
రాధాకృష్ణ సాంగ్సు చం॥ శే॥	0	12
తులాభారం సాంగ్సు డిటో	0	12
చండీనాటకం ము॥ వే॥	1	0

ఆదిభట్ల నారాయణదాసుగారి హరికథలు.

	రు.	అ.
జానకీ శపథము	1	0
రుక్మిణీకల్యాణము	0	12
మార్కండేయ చరిత్రము	0	12
హరిశ్చంద్రోపాఖ్యానము	0	12
అంబరీష చరిత్రము	0	8
ప్రహ్లాద చరిత్రము	0	8
గజేంద్రమోక్షము	0	8
భీష్మచరిత్రము	0	8
పైన పుదహరించిన 8 పుస్తకములు కలసిన క్యాలికో బయిండు.	5	8

బి. బాలాజీదాసుగారిచే రచియింపబడిన హరికథలు

	రు.	అ.
గయోపాఖ్యానం	0	8
జయప్రదాదేవి చరిత్ర	0	8
నలచరిత్రము	0	8
రుక్మాంగదచరిత్రము	0	8
కుశలవ విజయము	0	8
శశిరేఖాపరిణయము	0	8
సంగ్రహరామాయణము	1	0
దయాకర విజయము	0	8
త్రిశంకు విజయము	0	8
సీతాకల్యాణము	0	8
ద్రౌపదీ మానసంరక్షణం	0	6
కుచేలోపాఖ్యానం	0	6
పురందరదాసు చరిత్ర	0	6
హరికథాగానమంజరి పా 1	0	6
డిటో రెండవభాగము	0	6

మా వద్ద అనేకరకములు గలవు. కోరినవారికి నూరుపేజీల కేట్లాగు ఉచితముగా పంపబడును.

వలయువారు :

కురికూరి సుబ్బారావు,

ప్రొప్రయిటరు, సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

ఆధునికాంధ్రవాఙ్మయం—తరవాయి

నాళం కృష్ణారావుగారివి రూ. అ.

- తేనెచినుకులు ౦ ౮
- పాలతరగలు ౦ ౮
- గోగీతము ౦ ౨
- పైడిపెడి ౦ ౨
- ముద్దు ౦ ౪

పూజాపుష్పమాలవారివి

- చాకిరేవు ౦ ౮
- బాష్పబిందువు ౦ ౮

రావుసాహెబు గిడుగు రామమూర్తి పంతులుగారివి

- వ్యాససంగ్రహం ౩ ౮
- గద్యచింతామణి ౧ ౮
- బాలకవిశరణ్యము ౧ ౮
- వ్యాసావళి ౧ ౦
- ఆంధ్రపండితభిషక్కుల భాషాభేషజము ౧ ౦

వ్యాసకుటీరంవారివి

- జన్మభూమి నాటిక ౦ ౪
- ప్రేమాంజలి పంచాయతదంపతులచరిత్రం ౦ ౫
- శుభోదయము ౦ ౩
- శ్రీ వివేకానంద సందేశము ౦ ౨
- సుగుణాకరము ౦ ౧౪
- తూలిక ౦ ౧౦
- ఆత్మజ్యోతి ౦ ౮
- సంధ్య ౦ ౬

ఉన్నవ లక్ష్మీనారాయణగారివి

- మాలపల్లి ౩ ౦
- నాయకురాలు ౧ ౦
- సంగీతసాపసాని ౦ ౧
- పోది ౦ ౧
- భావతరంగాలు ౦ ౧
- హరిజన నాటకము ౦ ౧

వజ్ఝల వేంకటేశ్వరకవిగారివి

- నాకాభంగము ౦ ౧౨

గోల్కొండ పత్రిక వారివి

- గోల్కొండకవుల సంచిక ౨ ౦
- ఉచ్ఛల విషాదము ౦ ౧౨
- రెడ్డికులనిర్ణయచంద్రిక ౧ ౪
- సంఘోద్ధరణము ౦ ౬
- కర్నూలు రాజవంశావళి ౦ ౨
- ర[illegible]షాహ్ ౦ ౧౬

మ[illegible]రేమండ రామారావుగారివి

- నార[illegible]య విద్యాచరిత్రము ౦ ౧౨
- శ్రీమధ్వాచార్యులవారి చరిత్ర ౧ ౦

భావరాజు వేంకటకృష్ణారావుగారివి

- విదేశయాత్రికులు–ప్రాచీనాంధ్రదేశము ౧ ౪
- ప్రాచీనాంధ్రనౌకాజీవనచారిత్రం ౧ ౦

కవితాసమితివారివి

- వైశాఖి—వార్షికసంచిక ౧ ౦
- ఊర్మిళ—అపతనము నాటకం ౦ ౧౨
- ప్రభవ—ఖండకావ్యాలు ౦ ౮
- మాతృపూజ పద్యఖండాలు ౦ ౪

స్థానాపతి రుక్మిణమ్మగారివి

- పూలమాల—ఖండకావ్యాలు ౦ ౪

ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారివి

- వ్యాసావళి ౦ ౪
- తెనుగు వీణ, పాటలు–పద్యాలు ౦ ౨

కూచి నరసింహంగారివి

- ఆత్మసంయమము–అమితవిషయాసక్తి ౦ ౬
- అనుబంధము ౦ ౩

నడింపల్లి వేంకటహనుమంతరావుగారివి

- సాహసిక—నవల ౧ ౦

సహదేవ సూర్యప్రకాశ రావుగారివి

- మునిమాపు ౦ ౧౨
- వకుళమాల ౦ ౧౨

డా. స్వర్గవల్లిగారివి

- వినోదశిల్పము ౧ ౪

ఆంధ్రరత్నగ్రంథమాలవారివి

- సుందరి ౧ ౦

మద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

- చతుర్దశభువనచరిత్ర ౦ ౮
- సుభాషితములు ౦ ౧

పాణ్నంది రామశాస్త్రిగారివి

- శ్రీమహాభారత విమర్శ ౦ ౮

రాయసం శేషగిరి రావుగారివి

- కొత్తమాలా (నాటకం) ౦ ౧౨

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారివి

- నాటకోపన్యాసములు ౦ ౧౨

సాహితీ సమితివారివి

- సఖ. మొదటిసంపుటం. నాలుగు సంచికలు. కాలికోబయిండు. ౩ ౧౨

డా. శఠకోపాచార్యులుగారివి

- జగత్కథ (వెల్సు వరల్డు హిస్టరీ) ౩ ౦
- తారాజీవితము ౦ ౧౦

మొసలికంటి సంజీవరావుగారివి

- బక్సారు యుద్ధము చరిత్ర ౦ ౧౨
- జొంగంబేబు సాహసా ౦ ౧౨
- సింధుబాదుకథలు ౦ ౫

ముద్దుమాణిక్యం నరసింహారావుగారివి

- కాంతం కథలు ౧ ౦
- నేనూ మాకాంతం ౧ ౪
- వక్రరేఖ ౧ ౦
- ఉపాధ్యాయుడు ౦ ౮

రం. లక్ష్మీనరసింహంగారివి

- హృదయవిహంగము ౦ ౪

నడింపల్లి జగన్నాథరావుగారివి

- ఆంధ్రమహాసామ్రాజ్యము (సాదా) ౧ ౪
- క్యాలికో ఉత్తమప్రతి ౨ ౮
- Age of Mahabharata 1 0

చెలికాని సత్యనారాయణగారివి

- జడగంటలు ౦ ౮
- రహస్యరేఖ ౦ ౮
- చక్రపాణి ౦ ౮

గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారివి

- వోటు ౦ ౧౦
- మూర్ఖరాజు ౦ ౪
- నీతిధర్మము ౦ ౪
- సంపూర్ణస్వరాజ్యము ౦ ౪
- శ్రీరామచరిత్ర [illegible] ౮
- ప్రపంచచరిత్ర (గ్రీసు)
  - ౧ మొదలు ౩ భాగాలు
  - భాగం ౧-౩ ౦ ౮
  - నాలుగవ భాగము [illegible]
- Neglected Emperorpoet 0 8
- Spiritual Swadesi 1 0
- Age of Vemana 0 6


మార్కండేయభవనం వారివి

- సచ్చిదానందం (యూనివర్సిటీ పోటీకి వెళ్లిన నవల) ౧ ౦
- కథాకావ్యము (పద్యాలు) ౦ ౧౨
- కథాకావ్యము (వచనం) ౦ ౧౨

వెంపటి సత్యనారాయణగారివి

- అక్బరు సార్వభౌముడు ౦ ౮

వల[illegible]వారు. కళాభివర్ధనీ పరిషత్తు. కలబరగి వారి యింటో. [illegible] —



సంపుటము ౬ రాజమహేంద్రవరము ౧౦ నవంబరు ౧౯౩౧ ౧౧ వ సంచిక

మళ్లీ అయిదు కొట్టేదాకా............?

సుబ్రహ్మణ్యశాస్త్రి—సంపాదకుడు

"ఇదిగో....................ఇదిగో"

"...................."

"ఏమండోయ్ !"

"...................."

"......ఇలా చూడండీ"

"...................."

"......మెళుకువ రాలేదూ ! "

"...................."

"......మిమ్మల్నే నండీ"

"ఊ........."

"లేవరూ ?"

"...................."

"......ఇంకో మాటు చూడండీ"

"...................."

"మీాగుట్టు మీాపెదిమలు బైటపెడుతున్నాయి లెండి......వోస్"

"...................."

"ఏంసవ్వుకుంటా రండీ లోపల్లోపలా ?"

"...................."

"....వులిక్కిపడ్డారా పాపం ?"

"ఏమిటీ అంటున్నావూ ?"

"తెల్లవారింది"

"వెలుగు—"

"పొద్దే పొడిచిం దండీ"

"అబ్బా! ఎంత బండనిద్దర పడుతోందీ యీామధ్య!"

"రాత్రిళ్లు చాలా శ్రమపడుతున్నారు కాదూ మరీ!"

"పొవ్వుకున్నావా ?"

"......మీారంత కష్టపడి నాటకం రాస్తూవుంటే—"

"రాస్తూవుంటే ?"

"పదకొండుగంటలదాకా కవిత్వం చేస్తూ కూచుంటున్నారు కనక—రాత్రంతా సరిగా నిద్రలేక—తెల్లవారగట్ల చల్లగాలికి గాఢనిద్ర పట్టిపోతోంది"

"అయితే ?"

"అంచేత మెళుకువ రావడం లేదు"

"రాకపోతే ?"

"పెందలాడే లేవలేకపోతున్నారు"

"లేవలేకపోతే ?"

"సరే, నేను లేపాను"

"నువ్వెంతసేపయిందీ లేచీ ?"

"....................."

"అప్పుడే నీళ్లు పోసుకోడమూ, ముస్తాబు కావడమూ—"

"ఇప్పుడే అయింది. పొద్దెక్కిపోవడంవల్ల మిమ్మల్ని లేవుదామని—"

"నువ్వు లేచినప్పుడే యెందుకు లేపావు కాదూ?"

"తెల్లవారుజామలో నేనా కాస్త సుఖంగాని నిద్రపోకపోతే మీకు జబ్బుచెయ్యదూ?"

"నీకో?"

"నాకేం? మీరు ఆఫీసుకి వెళ్ళాక పన్నెండు గంటలదాకా నేను పడుకుంటూనే వున్నాను కాదూ?"

"అలా చెప్పుమరీ!......అయినా నువ్వు చీకటివుండగానే లేవడమూ, నేను పొద్దుపొడిచీదాకా పడుకోవడమూ— ఈ యెగుడుదిగుడు లేమీ బాగా లేవురుక్కూ"

"ఇంచక్క వున్నాయి"

"అయితే నాకేం?"

"నాకు మాత్రం యేం?"

"....................."

"....................."

"మరి లేవనియ్యి"

"....................."

"మంచం దిగివూర్కుకున్నావేం?"

"ఏం?"

"లేవతియ్యి"

"బాగానే వుంది......"

"చేతు లందిస్తే యేమవుతుందీ?"

"అ—వ్—వ"

"ఏంతప్పుమాట అన్నానూ?"

"ఎవరేనా వింటే?"

"పోనీ మాట్లాడను లే......"

"నాచేతకాదు బాబూ"

"అనలే చెడింది"

"ఏంగునుస్తారండీ?"

"....................."

"మళ్ళీ పడుకుంటే—పోనీ నాకేం? మొగం కడుక్కోడానికి పెట్టిన నీళ్ళు చల్లారిపోతాయి. నీళ్లుపొయ్యి ఆరేపోతుంది"

"కొరకంచు లెగవనల్తో స్తే సరి"

"డికాషన్ చల్లారిపోతే?"

"ఇంకా......మెల్లిగా......"

"కాఫీ సంగతి చెవినిపడితేనే మీకింత చురుకు వచ్చింది, అది కంఠంలో పడితే—"

"పంజాబ్ మెయిల్"

"బాబోయ్!"

"తొరగా పద"

"చన్నీళ్లు తోడనా"

"వేన్నీళ్ళు కాచావసవూ?"

"తొరపడాసి కండీ"

"అంతేకదా?......ఇంత ప్రేమతోటి లేపి, చివరికి చన్నీళ్ళలో మునగమంటావేమో బాబూ—"

"పా—పం"

౨

"పంచదార చాలదు"

".....................ఏం?"

"......ఎక్కువయింది. కసింత డికాషన్ పొయ్యి"

"..........చూసుకోండి"

"....................."

"చాలా?"

"మొకటికే వచ్చింది. ఇంకేం చూడనూ?"

"ఈమాటు పాలు చాలాయి కాదు...కదూ?"

"హా—హ్హా—హ్హా"

"బాగుంది యుక్తి"

"కనిపెట్టేశావ్!......ఏదీ? అరకప్పైనా వుందా నీకూ?"

"నాకిదే యెక్కువ"

"ఛా........."

"చాల్చాల్చాలు......అంతా నాకే యిచ్చేస్తావేమి టండీ?"

"ఈమాటు పుచ్చుకుందాం...మరి కానియ్యవేం ?"

"పుచ్చుకోడానికి అసలు మీకు గుక్కెడేనా లేందే"

"ఇందాకా నీకో ?"

"...................."

"...................."

"కోపం వచ్చిందా ?"

"రాదా యేమిటి నువ్వు చేసిన పనికి ?"

"..........ఏం ?"

"గడ్డం పట్టుకున్నప్పుడు......ఇక యిద్దరికీ సమానంగా పంచు మరి"

"..........ఏం ?"

"నాకెక్కువ యిచ్చావు"

".........సరిగా లేదూ ?"

"ఇంకాస్త తీసుకో"

"చూడండి"

"...................."

"ఇంకాస్త"

"...................."

"ఇంకో రెండుచుక్కలు"

"...................."

"వొక్కచుక్క"

"గ్లాసు పట్టుకురానా ?"

"అరచుక్క......ఆ! సరిపోయింది. ఇక పుచ్చుకో......"

"మీతో సరిగా వాటా పెట్టాలా నాకూ ?"

"కష్టపడి తయారుచేసినందుకు నీకే యెక్కువ వుండాలి న్యాయానికి"

"మరి వొక్క చుక్కా — అరచుక్కా — అంటూ తూచినట్టు పంచారేం ?"

"వోడిపోయాను......"

"దురుసుతనం యెప్పుడూ పనికిరాదనుమండీ"

"...................."

"తప్పుమాట అన్నానా ?"

"...................."

"కోపం వచ్చిందా ?"

"...................."

"ఏంచేస్తే పోతుందో చెప్పండి మీ కోపం ?"

"నావాటా నీవాటా కలిపి—"

"నోటికి పోతుందా ?"

"పానకాలరాయుడు లాగ—"

"మహాబాగా జ్ఞాపకం చేశారండి. మంగళగిరి వెడదామూ వోమాటు ?"

"ముందీ సంగతి తేల్చు"

"అయితే వొకటి చెప్తా వినండి"

"ఏమిటది ?"

"ఎల్లుండి మీరు విశాఖపట్నం వెడతారు కాదూ!"

"వెడితే ?"

"అప్పుడు నావాటా, మీవాటా కూడా నేనే పుచ్చుకుంటాను లెండి"

"అక్కడ నేనే మరో కప్పు యెక్కువ పుచ్చుకుంటానేమో ?"

"నేను చూడవచ్చానా యేమిటి ?"

"నేనుమాత్రం చూడవచ్చానా యేమిటి ?"

"...................."

"మాట్లాడవేం ?"

"......కాఫీ చల్లారిపోతోంది చూశారా ?"

"అదిగదీ ! చివరికి అలా తీసుకు రావాలి పాయింటు దగ్గిరికి......మరి కానియ్యి......"

"...................."

"...................."

"ఏమండీ ! మంగళగిరి మాట చెప్పరూ ?"

"......వెళ్లాలని వుందా ?"

"ఎన్నాళ్లనుంచో వుందండీ. ఒక్కమాటు వెడదాం. మళ్లీ నాలుగురోజుల్లోనే తిరిగివద్దాం. ఏం ? పాతిక రూపాయలే కాదూ జీతం నష్టం ?"

"......పైగా ఖర్చులో ?"

"మూడోక్లాసులో వెడదాం......"

"...................."

"ఏం, నవ్వుతారేం ?"

"కవులు తమ పద్యాలు తామే చదవడం కూడా తప్పు కాదుగదా కొంపతీసి!"

"నీలాంటివాళ్ల దగ్గిర చదవడానికి కూడా యోగ్యత వుండాలి"

"బా—గా చెప్పారు, కనక మీరే చదవండి"

"అయితే విను—"

జాల మొకింతయున్ సయిపజాలని..................
... ...ఒక ట్రొక్కళ్లపై
ప్రాలి, కవుంగిటన్ బెనగు పట్టుల నిగ్గులు దేరు ప్రేమ...
............అతృప్తవయనమ్ముల ముగ్ధల దిద్ది తీర్చుతన్.

"......మధ్యమధ్య కాళీ లట్టే పెట్టారేం?"

"చేతకాక"

"వులకం!"

"వేళాకోళం కాదు. అయినా నువ్వు పూర్తిచెయ్యి చూస్తానూ"

"......................"

"కానియ్యి మరీ......పొరపాటున నే నెత్తుకున్నాను గాని, అన, లిది, కవయిత్రీమణుల్లు లెత్తుకోవలసిన ఘట్టం. అయితే, నువ్వు పూర్తిచేస్తే మాత్రం యిక నా తప్పుండదు"

"అ—లా—గేం! పా—పం!......అయితే—మరి—యెక్కిరిపించవుకదా?"

"అబ్బే"

"తప్పొస్తే దిద్దుతారా మరీ?"

"నాతర మయితేనూ"

"మూశారా!"

"దిద్దుతాలే, దిద్దుతాలే"

"......నవ్వకం డేం?"

"......................"

"......ఓరచూపులు చూస్తున్నారు"

"ఎంత సేపూ గునవడం!"

"అన్నీ కుదరాలా మరీ!......

జాల మొకింతయున్ సయిపజాలని రాధయు—

"రాధా!"

"మరేవమూ?"

"......................

జాల మొకింతయున్ సయిపజాలని రుక్మిణియున్—

"నేను చెప్పలేదూ? మీరు చెప్పేదూ నా మీదే పెట్టేస్తారు......"

"ఇదిగో"

"......................"

"ఇలా రావూ?"

"ఏమో బాబూ!"

౫

"ఏమంటావ్?"

"మీరేమంటారూ?"

"నిన్ను వెళ్ళమంటాను"

"......................"

"దసరాకీ వెళ్ళక, దీపావళికీ వెళ్ళక, చివరికి సంకురాత్రికైనా వెళ్ళకపోతే ఘోరకలి అనిపించుకోదూ?"

"......................"

"పైగా, మీ చెల్లెలూ మరిదీ కూడా నాలుగురోజుల కిందటే వచ్చారుట"

"......................"

"నిరుడు మనం బొంబాయిలో వుండిపోయాం కనక సెవం లేకపోయింది. ఈయేడు ఇంట్లోనే వుండికూడా—"

"మీకు సెలవు లేనప్పు డేం చేస్తామూ?"

"నువ్వు వెళ్ళడాని కేం? నేను శరీరం అమ్ముకున్నాను. నీకేం అడ్డూ?"

"నేను మనస్సూ, హృదయమూ కూడా ధారపోసుకున్నాను......"

"......ధన్యోస్మి......రుక్కూ! మాటిమాటికీ నీయెదటే నిన్ను స్తుతిచెయ్యడం పెద్దమనిషితరహా కాదు. మూడువందల రూపాయల జీతమూ, బాధ్యత గల పదవీ నీకాలిగోటికి పోలవు. అవేనా, నువ్వు నాపాలిటి భాగ్యదేవతవు కనకనే వచ్చాయి. నిజంగా నాఅంత సిరిగల భాగ్యశాలి మరొకడు లేడు; కాని మీ అమ్మగారూ మీ నాన్నగారూ పెద్దవారైనారు. వారి ముచ్చట్లోటు చెయ్యకూడదు—"

"మీరు రాకుండా—మిమ్మల్ని విడిచి నేను వెళ్లలేనండీ"

"ఇలా చూడూ......ఇదిగో......ఒక్క క్షణం నా కేసి విడిచిపెట్టి నా కేసి చూడవూ ?"

"...................."

"ఒక్కమాట విను. అంతే"

"...................."

"పోనీ, అవిరళిశికపోలంగా నేనా వొక్కమాటు ముగం యిలా తిప్పానో"

"...................."

"......వెళ్ళవూ ?"

"...................."

"నలుగురూ నాలుగు విధాలా నన్నంటారు"

"ఎవళ్ళ మంచిచెడ్డ లెవళ్ళకి తెలుస్తాయీ ?"

"......ఇంకేం చెప్పనూ ?"

"కథ చెప్పండి"

"శాస్త్రం చెప్పినట్టుంది......చివరికి మీ అమ్మగారికి నీమీదకూడా కోపం వస్తుంది"

"......చిన్న వుత్తరం చూడండి"

"నీకు కూడా రాశారూ మీ నాన్నగారూ? ఇంకేం ?......ఇది మీ అమ్మగారి దస్తూరీ"

"చదవండి"

"నాకన్న తల్లిని దీవించి—"

"ఇంకా ముందు"

"మీ రిద్దరూ రావడమే—"

"ఇంకా ముందు"

"పోనీ, అతగాడికి సెలవు పుట్టదంటే నిజమే. అయితే, నువ్వేనా తప్పకుండా రావాలి. తప్పదు. నువ్విది వరకే రానందుకే చెల్లాయి నన్ను నిలవనివ్వడం లేదు. నీజవాబు చూసుకుని, నువ్వు రమ్మన్ననాటికి మీనాన్న ... వస్తారు......చూశావా ? మీ అమ్మగారు ... సింది చాలా న్యాయంగా వుంది......పోనీ, వీలుం ... రానివ్వాణ్ణా ?"

"... డో వుత్తరం కూడా చూడండి"

"......ఇది మీ చెల్లాయి రాసింది. ఇప్పుడేనా ... తే—"

"చదవండి"

"అక్కయ్యకీ, అక్కయ్యవరంగా బావగారికీ నమస్కారాలు—"

"ఇంకా ముందు"

"నేను మొన్న ఆదివారమే నవరివారంగా—సెబాస్! మహామంచిమాట వేసింది మరద లిక్కడ"

"పదిబంతుల తరవాత చదవండి"

"బావగారికి సెలవు లేకపోతే నీకూ సెలవు లేదా యేమిటమ్మా ? —చూశావా ? చివరికి ముక్తాయింపు నామీద—"

"మరో నాలుగుబంతులు దాటించి చదవండి"

"రేపు సాయంత్రం—ఆరుగంటలకి—రైలుకారులో వస్తావా, సంతోషమే. లేకపోతే, నీకోసం—అంటే నిన్నిక్కడికి తీసుకురావడానికి ఎల్లుండి పొద్దుటి పాసెంజరులో నేను వస్తున్నాను. అప్పటి కేనా నువ్వు ప్రయాణం తెముల్చుకుని, నాకోస మేనా స్టేషనుకి వస్తే, అక్కణ్ణుంచే వెనక్కి మళ్లి, మెయిలెక్కి మనం కాకినాడ రావచ్చు......చూశావా ?...ఇక మోటతనం అనిపించుకుంటుంది. నామాట విను"

"...................."

"పోనీ, వచ్చి మీఅక్కయ్యని తీసుకువెళ్లవలసిందని మీచెల్లాయికి రాయనా ?"

"ఓవనిచేస్తారా ?"

"ఏమి టదీ ?"

"కోప్పడరుగదా ?"

"ఎప్పు డేనా వుందా ?"

"...................."

"...................."

"చెప్పెయ్యనా ?"

"ఆలస్యం యెందుకూ ?"

"మా చెల్లాయినీ మామరిదినీ—"

"ఇక్కడికి తీసుకు వద్దామా ? చాలా బాగుంది"

"...................."

"సెబాస్!......అయితే వెళ్లి పిలిస్తే గాని బాగుండదు......పగలు వీల్లేదు కనక రాత్రిబండిలో వెళ్లి పిలుచుకు రానా ?"

"రాత్రి నే నొక్కత్తినీ వుండనా యిక్కడా ?"

"తెల్లవారే టప్పటికి వచ్చెయ్యనూ ?"

"నా కేమీ తోచదండీ......ఒక్క క్షణం కైనా రాదు. తెల్లవారే దాకా మంచం నడుమెక్కి కూచోవాలి"

"పోనీ, మనం యిద్దరమూ వెడదామా ?"

"ఏం బాగుండదో బాగుంది. ఈమాత్రం భాగ్యానికి—"

"మీ చెల్లాయి కోసం కా దిదంతానూ. మీ మరిది—"

"అతగా డేం ఆకాశంనుంచి వూడిపడ్డాడా యేమిటి? నే నుత్తరం రాస్తాను జవాబని పంపండి"

"నాకు ధైర్యం చాలడం లేదు"

"అదంతా నేను చేస్తాను కాదూ?...మా చెల్లాయి మాటకి అడ్డు చెప్పగల డేం అతనూ ?"

"అసలు మీ చెల్లాయి మాట ?"

"అది వొట్టి వెర్రిపిల్ల. నావుత్తరం చూసిం దంటే యెగిరిగంతు వేసుకుంటూ వస్తుం దది"

"అయితే ఓకే"

"ఏం?"

"ఇదేమి టండోయ్, మీ మరదలు—అంటూ నలుగురూ నన్ను చూసి నవ్వుతా రేమో గదా ?"

"......మీ కొంటెమాటలు..... ఏం ?"

"హాయ్, హాయ్ !"

"..................."

"బుగ్గపోటుకంటె యిదే బాగుంది. పార్వతీ పరమేశ్వరుల కైనా యింత యేకీభావం వుండదు"

"నాకు కోపం వచ్చిందంటే బాగా జరగదు, ఏమనుకున్నారో !"

"ఏదీ, ఆమాట నాకేసి చూస్తూ అనూ"

"............ఏమండీ, మాచెల్లాయిని తీసుకు రావద్దూ ?"

"నేను వద్దనగలనా?, కాని వారి నిద్దర్నీ తీసుకు వచ్చి మీఅమ్మగారినీ, మీనాన్నగారినీ—"

"పచ్చిపులుసూ అన్నమూ తినమని పండుగల్లో వారి నిద్దర్నీ అక్కడ అట్టేపెడతామా యేమిటి?"

"అలా అన్నావు బాగుంది. ఈమాటు నాకు నచ్చింది"

"ఉత్తరం రాసి తీసుకురానా ?"

"తీసుకురా"

"ఎందు కైనా మంచిది, మానాన్నగారికీ, మామరిదికీ కూడా మీరు రాయండి"

"అలాగే"

"మాఅమ్మగారికి మాత్రం నేనే రాస్తాలెండి"

"సరే"

"........ పోనీ, యీపాటికి వంట అయిపోతుందేమో, కుక్కరు దింపి, అన్నీ సిద్ధం చేసి మిమ్మల్ని పిలవనా, ముందు వుత్తరాలు రాసుకురానా?"

"పది నిమిషాల్లో రాయలేవూ?"

"అంత సేపెందుకండీ నాలుగేసి మాటలు రాయడానికి ?"

"పుట్టింటికి వుత్తరం రాయడం అంటే కలమూ కాగితాలూ పుచ్చుకూచోడం తొరగా తెమలుతుంది కాని ముగించడం మాటలతో యెప్పుడూ కాదుగా?"

"అలాగా? ....ఎప్పుడో, పొద్దున్న అనగ పుచ్చుకున్న కాఫీ. మీరు రాయమన్నారు కనక వి[illegible] లేక వొప్పుకున్నాను గాని, లేకపోతే, కసింత ధారక పడితే గాని నాపల్లకాదు బాబూ వుత్తరాల్రాయడం. కాకపోయినా, మావాళ్ల కసలు వుత్తరమే అక్కర్లేదూ. కాకిచేత కబురు పంపితే వచ్చేస్తారు"

"అయితే యిక వుత్తరం యెందుకూ కాగితా దండుక్కి ?"

"మామరిదికి రాయా లన్నారు కాదూ మీ[illegible]"

"అతనికి నేను రాస్తాను కాదూ!"

"మీతమ్ముడికి మీరు రాశాటప్పుడు మ[illegible] యిక నేను రాయకూడదు టండీ!"

"..................."

"కాకపోయినా, మీరు రాత పూర్తిచేసి భోజనానికి వచ్చేదాకా నేను గోళ్లు గిల్లుకుంటూ కూచోడమే కాదుటండీ!"

"......................"

"పోనీ, మా అమ్మగారికీ, మా చెల్లాయికీ కలిపి వొక్క వుత్తరమే రాస్తాను లెండి మీ కంత కష్టంగా వుంటేను"

"......................"

"మా నాన్నగారికి మాత్రం, మీరు రాసిన వుత్తరంలోనే నాలుగుబంతులు, కింద, రాస్తాను......సరా!"

"ఇక నువ్వు రాయడం దల్లా మీ మరిది వొక్కడికీని"

"మీరు రాయవలసిం దంతా రాశాక, "మీ వదినగారు యిక్కడికి రావలసిం దని నీకు రాయమని మరీ మరీ చెప్పిం దని మీరే రాసేయండి వొక్కమాట"

"మొత్తానికి నాటకంలో వొక్క అంకం అంత గ్రంథం నడిపావు"

"కష్టపడకుండా మీ నాటకంలో వొక అంకం దొరకడం మీకే నయం కాదూ!"

"అయితే, తక్కిందీ కూడా పూర్తిచేసిపెడతావా నువ్వు!"

"మామ్మో! కష్టపడి నేను రాస్తే, మీరు రాసినట్టు ప్రకటించుకుంటారు కామోసు పాపం"

"పురుషుల అవ్యాజకరుణాకటాక్షంవల్ల, తెనుగుదేశంలో, యిప్పుడు, అక్షరజ్ఞాన మైనా లేని స్త్రీ లెంతమంది కవయిత్రీమతుల్లు లయిపోతున్నారో మరిచిపోయావా!"

"ఆసంగతి తెలిస్తే, ఆస్త్రీలు, ఆపురుషుల కెలాంటి సత్కారం చేస్తారో యేమైనా వూహించారా మీ రెవ్వరేనా!"

"......గట్టిచిక్కే తెచ్చిపెట్టావు"

"దీంతో అయిపోయిం దనుకున్నారా యేమిటి! ఆంధ్రమహిళాసభలో యీ విషయం వొక తీర్మానం కూడా నెగ్గిస్తాను చూస్తూవుండండి"

"వద్దువద్దు. ఇంతటితో చాలించు నీకు పుణ్యం వుంటుంది. ఆ ఆడంగిరేకలవారిని అలాగేనా బతకనియ్యి. "పెళ్లి వుత్తరాలు రాసుకురా"

"నిమిషంలో వచ్చేస్తా నండీ; ఏం!"

"తొరగా వెళ్లు"

"......మీకు భోజనానికి ఆలస్యం అయిపోయింది పాపం! పోనీ, భోజనా లయినాక రాసి ఆఫీసుకి పంపిస్తానండీ"

"ఏమీ ఆలస్యం కాలేదు. ముందు వుత్తరాలే రాసుకురా"

"మాటల్లో పడి ఎంతపని చేశానూ!......"

౬

"......ఇవాళ చేమకూర మంచి పాకాన పడింది సుమా!"

"మీరు నాహృదయం అంతా వుత్సాహంతో నింపేశారు కాదూ!"

"అయితే!"

"అంచేత పొంగువు సరిగా పడింది"

"అదా కథా! అలా అయితే, నువ్వు చేసిన ఆదరం వన్నానందసాగరతరంగాలమీద వూపెయ్యలేదూ!"

"......ఎటొచ్చినా విసురు నామీదే"

"తప్పుతుందా మరీ! నాలుగుగోడల మధ్యా వున్నంతసేపూ స్త్రీకి వుండే బాధ్యత పురుషుడి కేం వుంటుందీ!"

"......అయితే, మొగాడు కొంత సక్క అయితే ఆడ దేం చెయ్యగల దండీ!"

"తల్లి, బాధ్యత తెలిసిం దయితే వా డలా కొంత సక్క కాడుగా!......"

"......................"

"దీనివల్ల మొగాడు ఏంచేసినా చెల్లిపోతుం దనీ, ఆడదానికి, సంసారంలో, కష్టం తప్ప మరేమీ లేదనీ అనుకోకు. మొగాడు సంసారంలో కేవలమూ వుపకరణం... వివరంగా చెబుతాను విను. మొగాడు పదునైన బాకు అనుకో. వీరుడి తెలివితేటలను పట్టే కాదూ ఆబాకుకి వినియోగం!"

"అయితే, మన పెద్ద లంతా ఆబాకుని చంటిపిల్లల చేతి కిస్తున్నా రన్నమాట కాదు టండీ!"

"ఇంకా సందేహమేం!......చదువు చెప్పించక—చిత్తానికి పరిణతి కలిగించక—హృదయానికి వుత్తేజనం యివ్వక—చిన్నతనంలోనే ఆడదానికి పెళ్ళిచెయ్యడం అంటే అంతే కాదూ అర్థం!"

"......మానాన్నగారు మంచివారు. కారుటండీ!"

"కనకనే నే నదృష్టవంతుణ్ణి—"

"రెండు ముక్కలు వెయ్యనా!"

"ఇంకెందుకూ, చారుకూడా అయిపోయాకా ?"

"...... ...."

"... ...."

"ఎంత నెమ్మదిగా వుందో మీగడ !......"

"ఎంత తియ్యగా వున్నాయో పాలు !......"

"నా నెత్తిగాదు మహా మంచివాళ్ళు సుమండీ పాపం"

"వాళ్ళింట్లో వుండి కనీ, యివి పెట్టకపోతే మాత్రం తెలుస్తుందా నాకేమో వాళ్ళేమో"

"మీ అమ్మగారు నాకు ... తీసుకొని విందుకు రమ్మన్నారు ......"

"...... చిలక చేశావ్ ! అయితే యీ పండుగ ల్లో మన యింటో వుంచేవా కృంతా జోడాలే అన్న మాట.. ..."

"......అలా అయితే నా చిక్కు వచ్చిందే ?"

"ఏమి టదీ ?"

"... ... పసిపిల్లని విడిచి పెడతావు కదా ?"

"ఓహోహో ! చిక్కే !.. ...అయితే పండుగ నాలుగురోజులూ మా కోడల్ని రమ్మను పనికి. పెద్ద వండగునాడు, దాన్ని, మొగుణ్ణి తెచ్చుకోమను విందుకి"

"మునలిముండ గోడదూ ?"

"వచ్చినా సరే, ...మరేం చేస్తామూ ? మన యింటో యీ జోడు వ్యవహారాలు పనికిరావు కాకపోతే, దానికి పెట్టవలసిం దేదో కోడలి కిచ్చి యింటికి పంపే సెయ్యి"

"అంతే కదా పాపం ? మహా మంచి ముండ సుమండీ అదీ ?"

"అంచేత నేనా యేమిటి ముండ అంటున్నావు ?"

"...................."

"నవ్వుకుని వూరుకుంటావేం ?"

"మీమీద సొద్దూ"

"నిన్న రాత్రి ముందు నువ్వే లేచావుగాదూ ?"

"అ—వ్—వ"

"ఏం ?"

"చాల్లెండి నేర్చుకున్నారు. ప్రతీపూటా యిద్దరమూ ఏకబంతిని తింటున్నా మని అందరికీ తెలవాలి కాబోలు"

"ఇదివరకే తెలుసు నందరికీనీ. మాసల్ని చూసే హెడ్‌మాస్టరుగారు కూడా యేకబంతి మొదలు పెటారు"

"కూచోండి అలాగ మీయిష్టం వచ్చినంత సేపు"

"...................."

౭

"ఈ రెండాకులే. ఇవి వేసుకోకపోతే నన్ను చంపుకున్నా—"

"గుమ్మా ! నువ్వు నన్నెలా విడిచిపెట్టలేకుండా వున్నావో, నిన్నూ నేనలాగే విడిచిపెట్టలేకుండా వున్నాను ; కాని అప్పుడే పదకొండూ అయి దయింది. ఇక్కడికే అయినా—"

"ఆఫీసు కంతటికి మీరే పెద్ద కదా, మిమ్మల్ని అడిగేవా రెవరండీ ?"

"నేనే తప్పు చేసి యిక గుమాస్తాల నేం ముదల కించనూ ?"

"...................."

"మళ్లీ చిలక చుడుతున్నావు. చూశావా ?"

"ఇక మిమ్మల్ని బలవంత పెడితే అడగండి, ఈచిలకలో సగం......"

"........ఇక లే"

".........ప్పు..."

"........పాగా"

"........జుట్టు కొంచెం చెదిరిం దండీ"

"పాగా పెట్టుకుంటే.........ఏం ?"

"...................."

"....... ...."

"...................."

"లోపలికి వెళ్ళు"

"మీరు సైకిలుదగ్గిరికి వెళ్లండి"

".............ఇక వెళ్ళు"

"సైకిలు స్టార్టు చెయ్యండి"

".... ....ఊ"

"ఎక్కండి"

".............వెళ్ళు మరి"

"ఒక్క నిమిషం......అరనిమిషం ....

......ఉండరూ ?. ఉండరూ ?.........దిక్కుమా

లిన బస్సు, ఇదెక్కడ వచ్చిం దమ్మా మమ్మల్ని ... దానికీ ?........"

డయాన్థస్

విశ్వనాథ సత్యనారాయణగారు ఎం. ఏ.

డయాన్థస్ గ్రీసు యువకుడు. అతడు పూర్వకాలమునం దెప్పుడో బ్రదికియుండెను. అప్పుడు గ్రీసుదేశములో నున్నవా రందఱు దేవతలతో సమానులు. దేవతలు భూమిమీదికి వచ్చుట, మనుజులతోఁ బ్రసంగించుట, యుండుచుండెడిది. ఆకాల మెటువంటిదో కాని యీ గ్రీసుపూర్వాదిగుణములు కూడ దేవతలవలె వచ్చి మనుష్యులలోఁ బ్రసంగించుచుండెడివి.



డయాన్థస్ మిక్కిలి యందగాఁడు అట్టి ముఖలక్షణములు గాని శరీరావయవములు గాని కలిగినవాఁ డెప్పు డుండిన చో నతనిని మన మందగాఁ డని యనము. కాని యీదినము లలో నాదేశములో నతి డందగాఁడు. అతఁడు బక్కపలుచగాఁ బొడుగుగా నుండెడివాడు, అతని శరీరము మిక్కిలి సన్నన. అతఁడు గాలిలో నూగులాడుచు నడచును. అతనికి రంగులు గల గుడ్డ లన్నచో నెక్కువ యిష్టము. అతఁడు రోజాన కొక్కొక రంగు గల ధోవతియు నుత్తరీయమును ధరించును.

అతని సౌందర్యముయొక్క ప్రశస్తి నాల్గుదెసలందు వ్యాపించెను. దేవతా స్త్రీ లందఱు వచ్చి యతనిని జూచి మోహించెడువారు. అతడు పుష్పసుకుమారుఁడు. తుమ్మెదలు వచ్చి యతని శరీరావయవములపై వ్రాలి తేనియ కనిపించక యెగిరిపోవుచుండెడివి. అతనికిఁ గ్రమక్రమముగా దాను గొప్ప సౌందర్యవంతుడ నని తెలియవచ్చెను. యౌవనారంభసమయమునుండి, వాని సౌందర్యము మిసమిసలాడెను. అతని నాసిక తుద చక్కని సన్నని దిమ్మకట్టి నాసారంధ్రములం గొంచెముగా నుబికి ముక్కు పొడుగై సొగసు లొలికెను.

చెవులు నిక్కి బంగరు ప్రమిదలవలె నయ్యెను.

వాని కన్నులు నూనెలు పెట్టి పాడిచినట్లు చూడసాగెను. అతని …ద్దులలో నల్లపాప తుమ్మెదలకుఁ బ్రేమావిషయమును వ్రాలసిందానికి నతని హస్తతాడన బాధాజనకమును నైనది.

…ప్పు పెదవి లేత యెఱ్ఱ కాంతి విరజిమ్మ దినదినము క్రొత్తదిగా యనిపించుచుండెను.

…నడుము పొట్టదై ముద్దుగా నడుమున కొద్దిగాఁ జీలినట్లు …గమునకు క్రొత్త శోభ తెచ్చెడిది.

యౌవనాంకురముతో నతనికి మీసములు వచ్చెను. అతని యెఱ్ఱని మొగముమీద నల్లని మీసములు తుమ్మెద రెక్కలవలె బ్రకాశించెను.

శరత్కాలపు నదివలె నతని మనస్సుకూడ స్వచ్ఛమై యీ స్వచ్ఛత యంతయు నతని పంచేంద్రియములయందు వ్యాపించెను.

అతని సౌందర్యమును గ్రీసుదేవతలు చూడలేకపోయిరి. వాయువీధులు పట్టలేకపోయినవి.

అతఁ డితరు లైన గ్రీసుదేశపు సౌందర్యవతులగూర్చి వినెను. ఒకడు నార్సిసను. నార్సిస పేరుగల తైను (Narcissus) ప్రేమించెను. ఆయందకత్తెల నతఁ డందకత్తెలుగానే భావించలే దట. డయాన్థస్సున కీసంగతి తెలిసెను. డయాన్థసునకుఁ జాలమంది స్త్రీ లందకత్తెలుగాఁ గనిపించిరి. నార్సిసను డయాన్థసు నంతగాఁ డనలే దట. అందుచేత నితని కతనిమీదఁ గోపమువచ్చినది. అందకత్తెల సంగతియే తెలియనప్పు డందగాఁ డెట్లగునని డయాన్థస్సు నార్సిససును దిరస్కరించెను. వా రిరువురకును సౌందర్యాభిమానమునఁ జేసి యొకరి నొకరు మాడని విరోధము కలిగెను.

మఱియొకఁడు ఎండిమియాను. అతనిని చంద్రమండలాధిదేవతయైన స్త్రీమూర్తి ప్రేమించిన దఁట. అతఁ డొకరేయి నిదురించుచుండ నాచంద్రతేజోదేవత వచ్చి వానిని ముద్దిడుకొన్న దఁట. డయాన్థసు సర్వజగత్సృష్టిలో నున్న శైత్యస్వచ్ఛతలకు నిధానమైన యీచంద్రజ్యోతిరంగనను దాను ప్రేమించెను. స్త్రీసంస్థానమైన యాచంద్రతేజస్సీరము ఎండిమియానును ముద్దుపెట్టుకొన్న దఁట. డయాన్థసునకు ఎండిమియానుమీద గోపము కలిగెను.

డయాన్థసు బహుదేవతా స్త్రీలను గామించెను. సౌందర్యము యొక్క యథార్థస్వరూప మెఱుఁగనివా రతనిని ప్రేమింపలే దని యతని విశ్వాసము.

మెఱుగు పెట్టిన వెండిబిళ్లలలో డయాన్థసు తన మొగము చూచుకొనును. అహా! అది యెంత తీర్చిన నాసిక! అల్లుకొనిన తీగవలె నాచెవు లెంత యందముగా నున్నవి? అవి కన్నులా! సూర్య తేజస్సున కభిముఖముగా నున్న ట్లున్నవి. అది పెదవి. సర్వకామినీ భోగయోగ్య మైన బాలారుణచ్ఛవిభాసమానముగ నున్నది. అచిన్నగడ్డము! దానితోఁ బ్రియామూర్ధభాగమున నదిమినచో నది పులకరింపుల కవధి. అతని మీసము లతనికే యచ్చెరువు కల్పించినవి. చమరీమృగము తోఁకకన్న నిగనిగలాడి, గాఢకాదంబినీ మూలచ్ఛవికిఁ గేలికాస్థానమై తుమ్మెద రెక్కలకుఁ జక్కనలు దిద్ది చివళ్ళు వంపులై వాని సొగసు పట్టరాకపోయినది. ఈసౌందర్యము ముందు నార్సిససుని సౌందర్యమా? ఎండిమియాను దందమా? ఛీఛీ! లోకము మిథ్యాప్రవాదము. నార్సిసు రాజకుమారుఁడు. అందుచేత లోకము వానిని పొగడుచున్నది. ఎండిమి

యాను తల్లి దేవత అందుచేతఁ జంద్రజ్యోతి వానిని ప్రేమించినది. అంతియకాని వారి యొల్ల సౌందర్యమన్నది లేదు

ఒకనాఁడు డయాన్థసు తన చెలికానితో మాటాడుచుండెను. అతని ముందు డయాన్థసు తన సౌందర్య శత్రువులను నిందించుచుండెను. "నీవు నార్సిససును గాని, యెండిమియానును (Endymion) గాని యెన్నఁడు చూడలేదు కదా! వారందగాండ్రు కారని నీకెట్లు తెలియును!" అని మిత్రుఁ డడిగెను. డయాన్థసున కీప్రశ్నతో గోపము వచ్చెను. ఆనాటితో వారి చెలిమి యంతమైనది

౨

డయాన్థసు కడుపు మండిపోఁదొడఁగినది తాను ప్రేమించిన యాదేవతాస్త్రీయుఁ దన్నుఁ దిరిగి ప్రేమించలేదు లోకమునందలి స్త్రీ లందఱు వానిది దేవతా సౌందర్యమని మెచ్చుకొందురు కాని ప్రేమించరు అతని చెవులయందు నిత్యముగా నతని శత్రువుల గుణస్తుతులే పడుచుండెను అతఁ డీహృదయములోని బాధకుఁ దాళుకొనలేక పోయెను అతని పంచేంద్రియములు నతని మనస్సును పట్టుడికినట్లుడికిపోయెను.

డయాన్థసు జనపదములయందు దోర్చుకొనలేక పోయెను ఇది కలుకుఁ దానందగాఁ డనుకొనిన లోకము తన్నుఁ జూచి వెక్కిరించుచున్నదని యతఁ డూహించెను వారి నతఁడు సర్వదా నిందించెను ఆ దఱితోఁ బగపెట్టుకొనెను దీనిమూలమున నతనికి జనపదవాసము మిక్కిలి కష్టమయ్యెను. అతని నేడిపించుటకుఁ జాలమంది మనసులో నతఁ డందగాఁ డని యనుకొనుచుఁ గూడ ఛీ, ఛీ యతి డేమి యందగాఁ డన నారంభించిరి. తన గుణముచేతఁ దెచ్చుకొన్న యీవిరోధము నతఁడు తన గుణమునకుఁ గాక లోకము యొక్క బుద్ధిమాంద్యమునకంటఁగట్టెను ఇట్లు లోకమునకు నతనికిఁ జెడిపోయినది.

ఒకనాఁటి ప్రొద్దున నతఁడు తా నడవులకుఁ బోయినచో నీ బాధ తగ్గునని తలచెను. పోవుచుండగా నాతని యెదుట నొక స్త్రీ నిలఁబడెను

ఆమె యీర్ష్యాధిదేవత ఆమె కన్నులరంగు ఆకుపచ్చన. (Green eyed jealousy) ఆమె యతని నడవులలోనికిఁ బోవద్దన్నది తా నతనిని రక్షించెద నన్నది. ఆమె నతఁడు వెంటఁబెట్టుకొని తన యింటికిఁ బోయెను.

డయాన్థసునకు నామెమీఁదఁ బ్రేమ లేదు కాని తన్నెవ్వరుఁ బ్రేమించలేదు ఎవ్వతెయో యొకతె తన్నుఁ బ్రేమించినందు కతఁడు సంతోషించెను. తాను ప్రేమించదలయు ననుకొన్న కీర్తి మొదలైన దేవతలు తన్నుఁ బ్రేమించకపోయిరన్న విచారము వాని హృదయములో నణఁగిపోయెను అది యతని మొగములో నొత్తుకొని వచ్చెను. ఈ నిగూఢదుఃఖ మీర్ష్యాదేవి పొందిన యలుపపుదుఃఖము వాని మొగమునఁ గలసి, వాని మొగ మొక వికారము పొందెను. భిన్నగుణములు కల వస్తువుల కలయిక వికృతిహేతువు కదా!

ఈర్ష్యయను గ్రీకుల దేవత యున్నను నామెను గౌరవింపలేరు డయాన్థసు లోకమును జ్ఞానహీనమని నిందించి యా యీర్ష్యాదేవత, యందఱు దేవతలకన్న గొప్పదని వాదించెను ఆమె యాకుపచ్చని కన్నులు చూచి లోకము భయపడెను. ఆమెను జూచి పసిరికపామును జూచి లోకము కలఁతపొందెను. కాని డయాన్థసు నామెను కౌగిలించుకొని యామె కన్నులలోనుండి యామె హృదయముదాకఁ జూచెను

క్రమక్రమముగా నామె సంయోగమువలన డయాన్థసులో మార్పు కలిగెను ఈర్ష్యాధిదేవత మొగ మతని మొగముతోఁ గలసినపుడెల్ల నతని ముఖావయవములు మార్పుఁజెందెను అతని ముక్కున కూదారంగు వచ్చెను. ఆ ముక్కు చివర తేలి, యది యెఱ్ఱవాగు పసుపుగా మారెను చివర వచ్చని సన్నని దిమ్మవలె నయ్యెను

అతని చెవులు తీగవలె నల్లుకొన్నది, చివళ్లు పెరిగి పిట్టిబ్బలి వలె నయ్యెను

అతఁడు లోకమువంకఁ జూచుట మానివేసి నిత్యము సూర్యమండలము వంకనే చూడ నారంభించెను అతని కన్నులలోఁ దెల్లగ్రుడ్లు నారింజరంగుగాఁ దిరిగెను. నల్లగ్రుడ్డు ఎఱుపురంగు కలిపిన పసుపురంగు తిరిగెను ఆ కన్ను అంతకంతకుఁ బెద్దదై ప్రొద్దుపొడుపు పువ్వులవలెఁ గనిపించెను

అతని పెదవి లేతయెఱుపు మానలేదు. కాని దానిమీద తెల్లని బొట్లవలెఁ జిన్నచిన్ని మచ్చలు కలిగెను.

అతని చుబుక మాకుపచ్చరంగుగా మారెను చివర మధ్యగా నున్నభాగము గట్టిపడి దిమ్మకట్టెను

వాని మీసములు నారింజరంగు ప్రబలించుకొనెను. చిట్టచివళ్లు నల్లగానే యుండెను.

ఈ మార్పు లోకము గ్రహించెను. దినదిన మతఁడు మునుపటికన్న యందగాఁ డగుచుండెనని లోకము గ్రహించినది అతఁడు లోకాతిశాయి సౌందర్యవంతుఁడని నిస్సంశయముగాఁ దేలినది. లోకమునందెల్ల జనులకు నతని వంకఁ జూచుట, యతనిని బొగడుట, జన్మచరితార్థము చేసికొనుట యనిపించినది. కాని యెవ్వరు నట్లు చేయలేదు

కాలము గడచినది. ఈర్ష్యాదేవత పరమరాక్షసి ఆమె యొడలి నిండ నెత్తురులేదు విషమున్నది. కొంతకాల మామె సహ[illegible]ము చేసినచోఁ బురుషులు చనిపోదురు. ఆమె యొడలిలోని [illegible] మనుజుల యొడళ్లలోనికిఁ బ్రవహించి, వారు క్రమముగా నశించిపోదురు.

దయాన్థసు సౌందర్య మంతయు నసలే దేవతాసౌందర్యము. ఈదేవతాసంయోగముచేత నతని శరీరరేఖలే కాక యతని శరీరము లోని రక్తబిందువులు కూడ నస్థిచయముకూడ, వ్రేళ్ళలుకూడ, మాంసముకూడ నొకానొక దివ్యత్వమును సంపాదించుకొన్నవి. ఆదివ్యత్వము పెరిగినకొలంది నతనిలోని మానవత్వము క్షీణింపజొచ్చెను.

ఆనాటి యతని మానస మొక విచిత్రస్థితి బొందినది. అమానసము నంటియున్న యైదింద్రియములు చిత్రముగా మారెను.

నేత్రములు పసుపుపచ్చదనము పొందినను నతని చూపు లాకుపచ్చరంగుగా నుండెను. ఈర్ష్యాదేవత తన ముద్ర ఘటిల్లెననీ సంతసించెను.

నాసిక యూదారంగుగా నున్నను జట్టచివర నాకుపచ్చ దిమ్మకట్టెను.

చెవులు నీటిప్రక్కలివలె నీలపురంగుగా మారినను నొక విధమైన యాకుపచ్చని రంగు వానియంతట నావరించి యుండెను.

అతని నాలుక యాకుపచ్చని రంగు పొందెను. అతఁడు సామాన్యముగ నోరు తెఱువడు. ఈర్ష్యాదేవతారహస్యాంగమవేళ నీర్ష్య యతని పెదవి ముద్దాడి నోటిలో నోరు వెట్టి తన దంతములచేత నతని జిహ్వాగ్రమును గొఱికి యతఁడు కొంచెము బాధపడగా నొచ్చుకొని యొకమారు నాలుక చాపించి చూచెను. అతని ప్రాణములోఁ దాను స్థిరపడినందుకు మిక్కిలి సంతోషించెను.

అతని శరీర మంతయు నాకుపచ్చని రంగు తిరిగెను.

౩

ఒకనాటి ప్రొద్దున దయాన్థసు ఈర్ష్యతోఁ బోట్లాడెను. "ఛీ ఛీ! నీమూలమున నేను చెడిపోతిని. మానవుఁడు లందఱకు దూరమైతిని. నేను మానవుఁడను. మానవలోకమునకు నే నెడమైపోతిని. నీ వేగడియు నాయొద్దకు వచ్చితివో యాగడియకన్న పాపపుగడియ లేదు. నీవు దేవతవు. నీకుఁ గనిపించుచున్న యీశరీరము నిజమైనది కాదు. నీ వీ శరీరమును లీలగా గ్రహించితివి. నీతో సంపర్కము చేసి నేను మానిసిగా నుండుట మానివేసి యొక విచిత్రముగాఁ దయారైతిని. నన్ను నావా రెవరు మెచ్చుకొనుట లేదు." అనెను.

ఈర్ష్య యతనివంక నిదానించి చూచెను. తా నిన్నాళ్లతనితోఁ గాపురము చేసినను ప్రధానమైన యతని మనస్సు వికారము పొందలేదు. అతని యాత్మ మార్పు పొందలేదు. ఇది దుస్సహము. శరీరమును, యింద్రియములు, మనస్సును దన సంపర్కముచేత మారినను [illegible] మార్పు పొందని యాత్మలక్షణమైన యొక తెల్లన [illegible]చునే యుండెను.

[illegible] తన యధికారపు హద్దు తెలిసికొని లేచిపోయెను.

[illegible] లేచిపోయిన సంగతి దయాన్థసు లోకమునకు తెలియ[illegible]. అతనికి లోకముమీద నొక విధమైన కోపము వచ్చి[illegible] తనయింట నున్నంతమాత్రమున దనతోఁ బుట్టిన మానవ[illegible]ంత తిరస్కరించవలయునా? యని వారివంకఁ జూడ[illegible]

లేదు. ఈర్ష్య తాత్కాలికముగ లేచిపోయిన దనియో, యతని యింటిలోననే యున్న దనియో లోకము తలంచి యతనివంకఁ జూడలేదు.

దయాన్థసునకు మనసు విరిగెను. అతని సౌందర్యము భూలోకమున కలంకారప్రాయమైనది. తానింతటి సౌందర్యము కలవాఁడై లోకమునకు మే లేమి చేసెను? లోకము తన్ను దిరస్కరించినమాట నిజమే. తాను వారి కేల యుపయోగపడరాదు? తన పేరు మీద మహాసుందరమైన యొక శాఖను మానవజాతిలో సృష్టింపలేదు. తన సృష్టి యిట్లు వృథా యైపోయెను. ఈదిగులులో నతఁడు కొంత చివికి యొకనాఁటి సాయంకాలమున ప్రాణము చల్లనగుట కొక సరస్తీరమునఁ జేరెను. అందుఁ గూర్చున్నవాఁడు కూర్చున్నట్లు క్రుంగిపోయెను.

౪

చాలకాలము గడచెను. అతని శరీరమును మృగములు, పక్షులు, పురుగు లేమియును ముట్టలేదు. హారికర్పూరము వలె నది హరించిపోయెను. అతని శరీర మొకచోట, శిర మొకచోటఁ బడెను.

దయాన్థస్ :—అతని ముఖావయవములనుండియు, నతని శరీరమునుండియు నతని యింద్రియములనుండియుఁ జక్కని పూలమొక్కలు పుట్టెను. అతని పేరులో నెనిమిది యక్కరము లుండెను. ఒక్కొక్క యక్షరమున కొక్కొక్క మొక్కగా నయ్యలుదేరి యతని సౌందర్యమును లోకముచేత నొప్పించెను. అతని శరీరము పడినచోట నతని పేరుతోడనే యొక పూమొక్క మొలిచెను. అతని శరీరమువలె నదికూడ నొక విపరీతమైన గరికవలె నున్నది.

అతఁడు రంగురంగుల దుస్తులు ధరించినట్లు మొక్క రకరకాల రంగులఁ బూచును.

ఇపోమియా :—అతని చెవులు పడినచోట ఇపోమియా యను పూలమొక్క మొలచెను. దాని పూవులు నీలిగంటలవలె నుండెను. అవి నీటిప్రక్కలిపూల వంటివి.

ఎమోరిలిస్ :—అతని పంచేంద్రియములును నతని మనస్సును గలసి దాని యాకులుగా, నతని యాత్మ దుంపగా, నీ పేరుగల దుంపజాతి మొక్క పుట్టెను. దాని కాడలు లేవు నుండును. ఇవియే యతని పంచేంద్రియములు, మనస్సును. అతని యుత్తికిపోయిన గుడ్డవలె దుంప యెట్లు గానుండి యాకులు నీర్ష్యచేత నాకుపచ్చనై పశ్చాత్తాపమువలన గలిగిన తెల్లదనము చారికలై [illegible]లో నుండును.

నెస్టూరియమ్ :—అతని మీసాలు మొలచు నాటినుండి, చివరి నల్లదనము, నీ పూవు మొక్క పూవులవలె శోభించెను. ఈ మొక్క బంగారు రంగు పూలు పూచును. దాని రేకులు పసుపు మొగ్గరేకులవలె నుండును.

హెలిక్రోజ్ :—ఇది యతని చుబుకము. ఇది యతని గడ్డమువలె పొట్టి మొక్క. ముద్దపూలు పూచును. ఏటేట నది తొందరగాఁ

బూచునది తలుచుకొని వచ్చిన యతని గడ్డపు సొగసు దానిలోఁ గనిపించును.

హెలియోట్రోప్ :—ఇది యతని నాసిక. పూవు ఊదారంగు. పూవులో నెత్తువాగు పసపురంగు కూడఁ గలదు. లోపలి దిమ్మలు పచ్చని సన్ననివి.

అర్సీనియా :—అతని నేత్రము లీమొక్కగా జన్మించెను. ఈ మొక్క క్రమక్రమముగా మన దేశమునకు గూడ వచ్చి, దీనిని, మనము ప్రొద్దుపొడుపు పూలమొక్క యందుము. అతఁడు బ్రతికియున్నప్పుడు నిత్యము సూర్యునివంకనే చూచుచుండుటచేత దాని పూలెప్పుడును సూర్యునివంకకే తిరుగుచుండును. అతని లోతుకన్నులను సూచించుటకో మొక్క పొట్టిదిగా నుండెను. అతని కన్నులు వోలె పూలు. నారింజరంగు. నల్లగుడ్డీర్ష్యవలన నెఱుపు తిరుగుటచేత నా యెఱుపు పూవులోన గనిపించుచునే యుండును.

పెపానేరియా వక్కారియా :—ఇది యతని పెదవి. ఇది ప్రతియేటఁ జచ్చిపోవును. మరలఁ బుట్టును. ఇది కష్టముచేతఁ బెంచదగిన మొక్క. (Hardy Annual) ఈ మొక్క పూవులంగు అతని పెదవివలెనే లేతయెఱుపు. ఈర్ష్యాదేవి దంతములు నొక్కగాఁ బుట్టిన నెత్తురుబొట్లుచిన్నిచిన్ని యెఱ్ఱని బొట్లుగా నాపూవు మీద నిప్పటికిని గన్పించుచునే యుండును. సౌందర్యవతులైన జవాలుకామినీభోగయోగ్య మగు నది యని కోఁబోలతని పెదవి నుండి పుట్టిన యీ మొక్కపూవును ప్యారిసునగరములో స్త్రీలు మిక్కిలి గా వాడుదురు. వారికి దీనిపూవులన్నచో మిక్కిలి యిష్టమట.

అతఁడు చనిపోయిన తరువాత లోక మంతయు నతనిని గురించి పొగడెను. ఈర్ష్యాహతబుద్ధి యైనను నాత్మలో సత్పురుషుఁ డైన యతడు లోకమున కీ విధముగా నుపకరించెను.

ఇప్పటికిని డయాన్థసు పూవుమొక్క యున్నచోట తోట మాలీ లెవఁడో పురుషునితో మాట్లాడుచున్నట్లు, నొకని కెదురుగా నిలుచున్న ట్లూహింతు రఁట.

పర్యాలోచనము

భావరాజు వేంకటకృష్ణరావుగారు బి. ఏ. బి. ఎల్.

ముందుచూపుతో మురిసిపోతూ ఉన్న ఆంధ్రుడు, ఒకసారి వెనుకకు తిరిగి చూస్తే బాగుండును! కాని వెనుకకు తిరిగి చూడడం అంటే ఆంధ్రునికి అపరిమిత మైన దురభిమానము!

ఇరువై అయిదేండ్లనుండి ఆంధ్రులు సావకాశముగా ఆంధ్రోద్యమము సాగిస్తూ ఉన్నారు. ఆ ఉద్యమమునకు ఫలితము ఇంతవఱకు చేకూరలేదు. ఒకటి చిన్నచక్రము ఇంకొకటి పెద్దచక్రము గల బండికి జోడు కుదురని యెడ్లను గట్టి త్రోలుటకు గుడ్డివానిని బెట్టినపుడు ఆ బండి నడక ఎలాగున సాగుతుందో ఆ విధముగా నడుస్తూ ఉన్నది ఆంధ్రుల ఉద్యమము. ఎందు కీలాగున నీళ్లు నములుచున్న ట్లున్నదో యీ ఉద్యమము అని, విచారణచేసి, కారణం చూపించి దిద్దగల ధీశాలి యింతవఱకూ కనబడలేదు.

జాతీయాభిమానము, దేశభక్తి, కలిగిననాడు ఆంధ్రుడు నిద్రబోతూ ఉన్న కోడెత్రాచువలె ఉండినాడు. జాతీయావేశం కలిగినపుడు తన పూర్వస్థితి స్వప్నప్రాయంగా గోచరించింది. ఒకటిన్నర శతాబ్దములో తన పూర్వస్థితి యేవిధంగా మారిపోయినదో తలచుకుని నిర్వేదమును పొందినాడు. విజయనగరసామ్రాజ్యవైభవము తలక్రిందులై పోయినా, కొంత అధికారమును నామరూపాలతో పెనుగొండలోను, తరువాత చంద్రగిరిలోను, తిరిగి తల యెత్తజేసినాడు. కాని, ఆనాటికి సామ్రాజ్యం పూర్తిగా బలక్షీణ మయిపోయింది. పోనియ్యండి, తంజాపుర, మధురరాజ్యములు వెలిగిన వంటే, ఆ దివ్యమైన వెలుగు మెఱుపువలె కొరుమబ్బులవంటి అంతఃకలహములలో అంతరించిపోయింది. ఆంగ్లేయులు వచ్చి పూర్వాంధ్రదేశములో వర్తకం సాగించినపుడు మళ్లీ యీ ప్రాంతమును ఐశ్వర్యలక్ష్మికి లీలామందిరము చేయగల రని ఆశ పడితే, ఒకనాడు వారు అమాంతంగా సర్వస్వం దోర్లించుకుని చెన్నపట్నం వెళ్లిపోవడంచేత ఆ ఆశ అడియాస అయినది. ఆంధ్రుని కంతటితో, సర్వము నాశన మైనది. జన్మభూమి, ఉన్నచోటు, కాణాచి అన్నీ విడచిపెట్టుకొని పరరాజ్యంల ప్రవేశించి మొదటినుంచి అంతా పునస్సృష్టి చేయవలసివచ్చింది. ఆంధ్రజాతికి అంతటితో, వెన్నెముక విరిగిపోయినది. అంతటితో నేలపై చిందిన పాదరసమువలె ఆంధ్రజాతి చెదిరి పూర్తిగా కూలి యినది.

ఇట్టి ఆపత్తులో మునిగిన ఆంధ్రజాతికి మూర్ఛవచ్చిన ట్లయ్యెను మత్తు నుండి మేలుకొనునట్లు అతనిని వంగదేశీయుల జాతీయోద్యమ మేలుకొలుపులు పాడినది. ఆంధ్రుడు కన్నులు విప్పి చ అపస్మారమున కూలినాడు. ఆయావేశమున కన్నులు విప్పి క చూచి త్రాచుపామువలె సాగి బుసకొట్టినాడు. అతని యావే సంరంభము యిరుప్రక్కల ప్రాంతాలవారికి భీతి, ఆశ్చర్యము క కలిగించినవి. ఆ రోజులలో ఆ ఆవేశమును మత్తెక్కించిన భింపజేసినది ఆంధ్రుల చరిత్ర. అత డద్దానిని చదివి, [illegible] గిన ఆత్మవికాసముతో ఆవేశంతో జాతీయాభిమాన[illegible]ణాం పూరించి కార్యరంగమునకు తొల్లిటివీరులరీతిని ఉఱికి[illegible]లిన ఆంధ్రజాతియం దుద్భవించిన నూతన ఉత్సాహశక్తి[illegible] పూర్తిగా తెలుసుకోలేకపోయినాడు. వర్షం కురిసిన [illegible] పారలి ప్రవహించే కొండవాగులాగున, ఆంధ్రుడు

క్రుళ్లింపబడినాడు. ఏటి ప్రవాహమునకు ఆనకట్ట కట్టి నీటిని కాలవలకు, పాయలకు, మళ్లకు మళ్లించి పంటలు పండించే పూర్వపు శక్తి ఆంధ్రునికి ఆనాడు కలుగలేదు. దానికి కారణము అపస్మారములో నున్న ఆంధ్రజాతికి సంపూర్ణమైన ఆత్మవికాసమును అప్పుడు కలసిన ఆంధ్రుల చరిత్ర కలిగించలేదు. సంపూర్ణమైన ఆత్మవికాసమును కలిగించగల ఆంధ్రదేశచరిత్ర ఆంధ్రులచరిత్ర నేటికిని మరయొకటి వెలువడలేదు.

ఆంధ్రులచరిత్ర సమగ్రంగా ఇంతవరకు ఒక్క విద్యాధికుడైన ఆంధ్రుడూ వ్రాయకపోవడం ఆంధ్రజాతి దురదృష్ట మనవలయును. నిజాంరాష్ట్రంలో ఉన్న ఆంధ్రులకు కాకతీయాంధ్రసామ్రాజ్య చారిత్రము కండ్లు విప్పారజేసినది. ఓరుగల్లుదుర్గము, హనుమకొండ రామప్పదేవాలయాదులు చూచుకొన్నప్పుడు ఆకాకతీయప్రభువుల నాటి యాంధ్రుల ఔన్నత్యము దివ్యమోహనమైన రూపము దాల్చినట్లు వారికి సాక్షాత్కారమైనది. చాళుక్యుల చరిత్ర రెడ్డిరాజుల వైభవము చదివి తెలుసుకొన్ననాడు కొండవీడు, కందుకూరు, బెజవాడ, రాజమహేంద్రవరము, దాక్షారామము, సింహాచలము మొదలయిన వాటిని చూచినపుడు, పూర్వాంధ్రసీమవారలకు ఉత్సాహం పొంగి పొరలిపోయింది. కాని రాయలసీమచరిత్ర ఎవరికి సరిగా తెలియదు. ఆంధ్రులచరిత్రయందు అది యేమీ కనబడదు. అది ఆంధ్రజాతి యొక్క దౌర్భాగ్యము. అది నిజముగా ఆంధ్రుడు దుఃఖపడవలసిన విషయము. అక్కడి ఆంధ్రులు ఇక్కడి ఆంధ్రులు ఒక్కరే— కాదు—దక్షిణమున కన్యాకుమారి వఱకూ వ్యాపించి వలసబోయిన ఆంధ్రులు సయితము, కృష్ణాగోదావరీమహానదుల ప్రాంతములనుండి వలసబోయి, విక్రమించి, జయించి, ఆక్రమించుకున్నవారి సంతతి వారే! అని చరిత్రకారుడు చాటి చెప్పలేకపోయినాడు విజయనగరసామ్రాజ్యస్థాపనాచార్యుడు ఆంధ్రుడు అని గర్వసంరంభమును గలిగించి, దోహదము చేయగలిగినవాడు లేకపోయినాడు. మీదు మిక్కిలి, కలిగిన యాగర్వసంరంభమునకు అడ్డుతగులుటకు వింతపరిస్థితులు తటస్థమయినవి. ఆంధ్రకవితకు విద్యానగరవీధులందు పెండ్లి పందిళ్లు కప్పించిన ఆంధ్రభోజుడు, ఆంధ్రకవితాపితామహుని మను చరిత్రం బందుకొనువేళ పురమేగ బంగరుపల్లకిని తన చేత యెత్తిన సార్వభౌముడు, శ్రీకృష్ణదేవరాయమహారాయలు, ఆంధ్రుల యత్యున్నతస్థితికి కారణభూతుడై యవతరించిన మూరురాయరగండడు, ఆంధ్రుడగునా కాదా యను కుశ్శంక ఈనాడు కలిగినది. రాయలసీమవారికి కాలూనుటకుకూడ అవకాశము లేకపోయినది. బమ్మెర పోతరాజువంటి ఒక మహాకవిని ఓరుగంటిసీమవారు మానాటి వాడని లాగుకొనిపోతూఉం టేనిర్విణ్ణుడై, ఈర్ష్యతో, రాయలసీమనాటి ఆంధ్రుడు ఊరకమాస్తూ గ్రుక్కిళ్లుమింగినాడు. కాని వారికి ఆంధ్ర చరిత్రకారు డొకడయినా, ఆంధ్రకవితాపితామహుడైన అల్లసాని పెద్దన, రామరాజభూషణుడైన భట్టుమూర్తి, అయ్యలరాజు రామభద్రుడు, తెనాలి రామకృష్ణుడు, పింగళి సూరన, అందరికంటె మిన్న ఆంధ్రచక్రవర్తి కృష్ణరాయకవీంద్రుడు ఆరా

యలసీమయు టినవాడు! వొక విశేషం మాత్రం స్ఫుటంగా కనపడు
ఈర్ష్యను చట షిస్తూ ఉంటే ?
లేకపోయిన
వరించుటకూ వుపంతులుగారు, ఇప్పుడు, తమ త్రివేణిపత్రిక
స్తుతమై పరిశేటట్లు సమకూర్చా లని సంకల్పించుకునివున్నారు.
లేకపోయిన
ఉన్నప్పటితప్పకుండా పూర్తి చెయ్యాలసిం దని దేశీయ
రఘునాథభు
తలచుకు అందులో సంతకం చేసినివారిలో మూడుపా
త్యాగరాజా
వదలుకో, ఆంధ్రరాష్ట్రం విడిపోయివుంటే ఆ అరవలు
సంతతివార
పెండ్లనుండి ? తెనుగువా రవ రేనా రాసి పట్టుకుపడితే
కారుడు
ఏవిధంం చేస్తారా ?
రిల్లగ దేశవా
యని తపుకల్పసిద్ధి కోసమేనా పంతులుగా రిప్పుడు యీ
అనిపించరే
చూచి పరిసమాజంగానే వుంది.
ఇంతవ
క్షణ కలిగిన కొన్ని చిల్లరఉద్యోగాలనా, ఒకటి రెండు ప్రా
కారం జరి
న్నది. చ్చినంతమాత్రాన సంతోషించవలసిన దేశా ? ”
ము ఆంధ్ర
కులుగారు. ఆ ప్రశ్న యిప్పుడు మా చెవిలో
గల అష్ట
రన్న సంగ సనా.
సమానగా
ఆయనే స్వకీ.
డిన ధీరుకె
ఇప్పటి చ
సంపదను
ం తలకెక్కి తెనుగుటాకీల సంఖ్య పెరిగింది; కాని యో
పాలుపా
బుద్ధిపాటుపోయింది.
ననుభవిం
నాడకుండపుజాతి కీపక్కుటాయిటాకీ వొక పెద్ద మచ్చ.
జాతియ
కుండా ఆ(్యమూ, సంగీతమూ, అభినయమూ, పాత్రౌచిత్య
క్రిములను
మ చరిత్రమూ, ఫోటోగ్రాఫీ, ఆంధ్రప్రతిష్ఠ—సమస్తమూ
వారికిని,
వ
నది. అ[redacted]
దేరక్తలూ, ఫిలింయజమానులూ యీ విధ్వంసం
గూడ
గా పాటుబడ్డారు.
ఈర్ష్య,
స్తూ” చిలకమర్తి లక్ష్మీనరసింహకవిగారి పాటు
పోయిన
క్కువ.
అన్ని విధ
అందరూ డబ్బుకోసం తక్కిన సమస్తమూ విడిచి
రాయల
అనూరు
సయా రయివున్న తెనుగుటాకీ లన్నీ చూడగా
సీమవా
గా పాలుపుచ్చుకోడానికీ గూడా తెనుగువారు
చూపు
తోంది.
సీమవా
యిలాంటె ఆపకీర్తి వస్తూ వుంటే రసికు లంతా
నిస్సహా
ఆంధ్రు సెలవిచ్చిన ?
ములు ఆయనను గాలకు పోతోంది. కళా, కాటికి పోతోంది. ఇక
వ్రేళ్లతోప్పనుకూడా కూ ?
ఐక్యభాచడానిక క్కని టాకీలు తయ్యారుచెయ్యడాని కర్హులైన
మహనక గా, యిప్పటి డైరక్టర్లంమకు తగ రని చెప్పడాని
గురుజాం వీరభద్ర మర్శకులు లేరూ ?
ఉన్న రచింపిం

హిందీవల్ల తెనుక్కి జరుగుతూవున్న అపకారం

ఇటీవల హిందీప్రచారసప్తాహదినోత్సవంలో దక్షిణభారత హిందీప్రచారసభవారు మాతృభాషాదినం అని వొక ప్రహసనం జరిపారు. అది వారెందుకోసం జరిపారో అది అప్పుడే దేశీయులకు అర్థం అయింది. ఆ వుత్సవపు సభలో భారతిసంపాదకు లయిన శ్రీగన్నవరపు సుబ్బరామయ్యపంతులుగారిని కూడా వొక వక్తగా నిర్ణయించారు. ఈ గౌరవానికి మురిసి పంతులుగారు హిందీప్రచారాన్ని సమర్థిస్తా రని హిందీప్రచారసభవారు ఆశించివుంటారు; కాని యిందుకు వ్యతిరేకం జరిగింది సుబ్బరామయ్యపంతులుగారి ఉపన్యాసంలోనుంచి. స్థలం చాలక కొన్నిభాగాలు మాత్రమే ఇక్కడ ప్రకటిస్తున్నాము.

సంపాదకుడు

నాకు పంద్రెండేళ్లుగా భారతి సంబంధం ఉండడంవల్ల తెలుగువారి రచనలతో పరిచయం బాగావుంది. వాటితత్త్వం తెలుసుకొనే అవకాశం అందువల్ల ఏర్పడింది. హిందీచదువుకున్న మా తెలుగువారు హిందీలోనుండి చేసిన అనువాదాలూ, తాము సొంతంగా వ్రాసిన రచనలూ హిందీసంప్రదాయాలను అవలంబించి ఉండడం స్పష్టంగా కనబడుతుంది. కొంతమంది తెలుగుమాటలు మరిచి హిందీమాటలు కలపడంకూడా కద్దు. దీనికి ఎన్నయినా నిదర్శనాలు చూపవచ్చును; చూపగలను. కాని అందు కిది కాదు తరుణము. ఇట్లా తెలుగులో తెలుగుదనం సన్నగిల్లిపోతూ వుండంటే తెలుగువారికి విచారం కలగదూ! తెలుగుమాటే ఏల? ఇతరభాషల విషయంకూడా అంతే. మాతృభాషలస్థితి యిదివరకే ఇంగ్లీషు ప్రాబల్యాన క్షీణించిందన్న సంగతి అందరికీ తెలుసు. ఇప్పుడు హిందీవల్ల రాగానపడిపోతూవుంది. అందుకోసమని వారివారి మాతృభాషలను కాపాడుకోమని చెప్పడం అత్యవసరం అవుతుంది. మాతృభాషలో మంచిప్రవేశం సంపాదించుకొని దాని హృదయాన్ని కనుగొన్నవారు ఎందుకోసమయినాసరే, ఎన్ని అన్యభాషలను నేర్చుకొన్నా తమ మాతృభాషవ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోగలరు. ఇది మాతృభాషల విషయం.

ఇంక జాతీయభాష విషయం మనవిచేస్తాను. భారతదేశవాసు లందరూ ఏకజాతివారనీ, వారు ఎన్నిమతాలవారయినా ఎన్నిభాషలవారయినా సరే, వారికందరికీ భారతదేశ వ్యవహారాలు సగటున చక్కదిద్దుకోడానికి ఒక సామాన్యభాష అవసరమనీ అట్టిభాషగా ఉండతగింది హిందీ అనీ, అది స్వరాజ్య సంపాదనానికి అవశ్యమయిన ప్రధానసాధనాలలో ఒకటనీ, మనదేశ నాయకులందరూ ఏనాడో నిర్ణయించారు. వారి నిర్ణయాన్ని, ఆదేశాన్ని అనుసరించి హిందీ ప్రచారసభ మొలకెత్తి ఆ భాషను వ్యాపింపచేస్తూవుంది. అఖిలభారతజాతి ఉద్ధరణంకోసం ఏర్పరుచుకొన్న ఆ హిందీభాషను, వ్యవహారజ్ఞానంకోసం నేర్చుకోవద్దని తనలోని భారతీయ రక్తం ఇంకిపోనంతవరకూ ఏ భారతీయుడూ చెప్ప[illegible]ని నా విశ్వాసం. ప్రతికూల ప్రచారంవారుకూడా అదే చెబుతున్నారు. అయితే జాతీయభాష స్థానమూ, దానికి చూపవలసిన గౌరవమూ వేరు; మాతృభాషస్థానమూ, దానికి చూపవలసిన గౌరవమూ వేరు. మొదటిది మాతృభాష, తరువాతిది జాతీయభాష. కాని ఇంగ్లీషు చదువువచ్చినతర్వాత అది తల్లకిందులయిపోయింది. గౌరవము ఆ అన్యభాషమీద కలిగిపోయింది. మాతృభాష అగౌరవాన్ని పొందుతూవుంది. ఈముప్పు కడుపుకూటికోసం వచ్చింది. ఇప్పుడిప్పుడు అన్నిభాషలవారూ తమ తప్పును తెలుసుకొంటున్నారు. దిద్దుకోవడానికి ప్రయత్నాలు సాగుతూవున్నవి: ఇంతలో హిందీవచ్చింది. మళ్లీ మాతృభాషకు మరొకపీడ కలిగింది. అది తొలగిపోవడముకోసమే ఇప్పుడు హిందీ ప్రచారానికి ప్రతికూలంగా వాదాలు బయలుదేరడం. ఆయాభాషలవారు ఈహిందీ ప్రచారంకోసం వేలకొలదిగా ధనమునిచ్చినారుకాని తమతమ మాతృభాషలకోసమని ఏమీచేశారుకారు. ఎన్నోపరిషత్తులు, సమితులు, సంఘాలు పేరువడున్నవి గాని మాతృభాషోద్ధరణం విషయంలో అవి చేసినపనికూడా పేరుమాత్రంగానే కనపడుతూవుంది. నాపన్నెండేళ్ల అనుభవాన్నిబట్టి చెప్పుతూఉన్నాను, ఈకాలంలో ఉత్పత్తి అవుతూవుండే సాహిత్యాన్ని — గ్రంథరూపమయినాసరే, వ్యాసరూపమయినాసరే చూస్తూవుంటే అది నానాటికి భ్రష్టం అవుతూవుండడం స్పష్టంగా నాకు గోచరమవుతూ ఉంది. 'హిందీ—తెలుగు' అనే వ్యాసం వ్రాసిన సంచికలోనే మా తెలుగుస్థితిని గురించి 'భ్రష్టాంధము' అనుపేర ఒకవ్యాసం వ్రాశాను. ఒక తెలుగుకే కాదు. కన్నడానికీ, అరవానికీకూడా పట్టింది యీ గతి. ఆ భాషల పరిచయం కూడా కొంత నాకుండడం మూలాన వాటిల్లో లోపం తెలుసుకోగలిగాను. ఇప్పటికైనా కన్నుతెరచి పరభాషవ్యామోహాన్ని దూరంగాపెట్టి తమతమ భాషల నుద్ధరించుకోవడ మిక్కిలి అవశ్యకమని ఆయాభాషలవారిని హెచ్చరిస్తూవున్నాను.

హిందీప్రచారకులు కొందరు 'మాతృభాష అక్కరలేదు. హిందీ చదివితే చాలు అనికూడా ప్రచారము చేస్తున్నా' రని ప్రతివాదులు సకారణంగా నిరూపిస్తూవున్నారు. హిందీ ప్రచారకు లట్లాచేయడం అన్యాయం అనక తప్పదు. ఇంకొక విషయం. హిందీప్రచారసభ తాను ప్రచారం చేయడంలో అర్థంవుంది. తన బరువు తగ్గించుకోవడానికని—సభవారు హిందీవ్యాప్తికోసం అనవచ్చు ఎట్లయినా ఫలం ఒకటే కేంద్ర—ప్రారంభ పాఠశాలలనుండి కాలేజీలవరకు అన్ని తరగతుల పాఠశాలలోనికి హిందీని ఎక్కి[illegible]వలెనని బాగా ప్రయత్న ప్రచారాలు చేస్తూవుంది. కొన్నింట్లో ప్రవేశం కలిగింది కూడా—నియత విషయంగా అవునో కాని ఐచ్ఛికవిషయంగా మాత్రం అగును. కళాశాలలలోన అయితే సహింపవచ్చును గాని ప్రాథమిక మాధ్యమిక ఉన్న[illegible]శాలలలో హిందీ ప్రవేశము దుస్సహం. నేటి పాఠశాలలో భారతీయసంప్రదాయానికి విరుద్ధమయింది. అది స్వతంత్రతకు పనికిరానిది. అట్లాటి పాఠశాలలలో ఎంతోసొమ్ము వ్యయ

ఎంతోకాలము చదివి ఉన్నతపరీక్షలలో ఉత్తీర్ణులయినవారికి గూడ ఎందులోనూ, ఎందుకుగాని పనికివచ్చేటంత ప్రవేశం లేకపోవడం మనకు అనుభవసిద్ధము. ఈమాత్రానికోసం మనపిల్లలు అనావశ్యకాలయిన అనేకవిషయాలను పాఠశాలలలో చదవడం అనివార్యమవుతూవుంది. వాటికితోడు హిందీని ఒకదానిని వారికి క్రొత్తగా నెత్తికెక్కించడం అనాలోచితమైనపని. అనావశ్యకాలయిన విషయాలను చదవడంచేత కృశించి కొయ్యబారుతూఉండే పిల్లల మృదువైన మెదడును రాయివారచేయడం అవుతుందికాని దానికి చైతన్యాన్ని ప్రసాదించి వికసింపజేయడం ఎన్నడూకాదు. ఇట్లా హిందీని చేర్పవలెనన్నకోరిక ఉన్నపుడు అనావశ్యకాలయిన వాటిలో దేనినైనా మాన్పించగలిగినారా? మన కది సాధ్యమా? అస్వతంత్రులకు అది ఎట్లాసాధ్యం అవుతుంది? కాబట్టి యిప్పటి స్థితిలో హిందీని పాఠశాలల్లో ప్రవేశపెట్టడం మిక్కిలి పొరపాటు. ఎన్నియేండ్లు ఎన్నివిధాలుగా ప్రచారప్రయత్నాలు చేసినా ఇతర భాషలవారెన్నడూనూ హిందీభాషవారు కాబోరు. ఎన్నివిధాల పాడయినా తమతమ భాషలనే ఆయాప్రాంతాలవారు వాడుకోక తప్పదు. కాబట్టి హిందీప్రచారం ఒకహద్దుకు అవలనుండిరయే జరగవలెను. అపుడు దానికి దెబ్బతగలదు. అంతవరకూ ఉపద్రవం తప్పదు దానికి.

నేను తెలుగువాడను; తెలుగునుగురించి మాట్లాడుతూవున్నాను. మా తెలుగువారికీవిషయంలో కొంత సలహాయివ్వడం అవసరం. ఇప్పుడు హిందీవచ్చినవారన్న ఆరున్నర లక్షమందిలో మా తెలుగువారి సంఖ్య తక్కిన భాషలవారి సంఖ్యకంటె హెచ్చు, ఇందులోనే కాదు, సత్యాగ్రహుల్లో, జైళ్ళకు పోయినవాళ్ళల్లో, ఇతరదేశీయ కార్యాలు చేసినవారిలో ఈ దక్షిణభారతంలో ఇతరప్రాంతాల వారికంటె మా తెలుగువారి సంఖ్యే అధికము. ఎక్కువ కష్టనష్టాలకు పాలయినవారూ వారే. పొంగు ఎక్కువగలవారు మావారు. ముందు వెనుకచూచే స్వభావంలేదు మావారికి. ఏ ప్రాంతం వాడయినా సరే 'దూకండి' అని నిప్పులగుండాన్ని చూపితేచాలు—వాడు ఎట్లాగూ దూకడుకదా, తుదకు దానిదగ్గరకయినా రావక్కరలేదు. మావారు కండ్లుమూసుకొని దూకి కాలిపోతారు. దేశసేవాధురంధరులని అందరూ పొగడుతూ వుంటే వుబ్బిపోతారు. ఏ వెల్లువ దేశాన్ని అలుముకొనివచ్చినా ముందు దానిలోపడి కొట్టుకుపోయేవారు మావారు. ఏశక్తి దేశాన్ని మ్రింగజూచినా మొదటికబళం మావారే. లాభంవుండే కార్యాల్లో మావారికి కడబంతిలో కడపటనైనా స్థానం ఉండడం కష్టం. ఇదంతా అందరికీ బాగా తెలిసిందె. ఇంక అమాయకంగా ప్రవర్తించడం ఎంతో అపాయకరమనీ, పొంగు ఎప్పుడూ పనికిరాదనీ, తాము చేయదలంచిన ప్రతిచిన్నకార్యాన్ని అణువు అణువుగా చక్కగా పరిశీలించి గుణదోషాలను నిర్ణయించి ఆత్మగౌరవప్రతిష్ఠలకు భంగం కలుగకుండా ఆత్మోద్ధరణానికి, అన్యోన్యస్థితికి ఏమాత్రమైనా ఉపకరించేటట్లయితేనే చేయవలసిందని మావారిని కోరుతాను. ముఖ్యంగా ఈ హిందీ నేర్చుకోవలసిన విషయంలో అట్టివారు చాల జాగ్రత్తపడి మాతృభాషను బాగా అధ్యయనంచేసి తర్వాత హిందీని వ్యవహారమాత్రజ్ఞానం కలిగేమాత్రంగా—హిందీలో పరీక్షలు అక్కరలేదని నా యభిప్రాయం—చదువవలసిందని హెచ్చరిస్తాను. ఇంతేకాకుండా మాతృభాషాభివృద్ధికోసం సాధ్యమైనంతప్రచారాన్ని చేస్తూ విద్యావిహీనులగు తమ సోదరాంధ్రులు విద్యావంతులై, వారును సర్వకార్యములయందును తమకు చేదోడువాదోడుగ నుండునట్లు చేసికొందురు గాక యని కోరుతాను.

వసంతకుసుమాకరము

మధుమేహము, అతిమూత్రము, రాచకురుపులు, శుక్రక్షయము, శుక్రనష్టము, బలహీనత, చిరకాలపు తెల్లకుసుమ, మేహవ్యాధులు శీర్ణించుట, కలుగు సకలమూత్రసారవ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము. తులము రు 20—0—0.

సిద్ధమకరధ్వజము

ఇందు బంగారు కలదు. పూచీ యిచ్చెదము.

జగత్ప్రసిద్ధమగు బలవర్ధకౌషధము. రక్తక్షీణము, వీర్యదోషము, నపుంసకత్వము, క్షయ, శ్వాసకాసలు, నరముల బలహీనత, కుసుమ రోగములు, మొదలగువానికి దివ్యౌషధము.

తులము 24—0—0.   60 మాత్రలు రు 10—0—0

ఏకోత్తరవృద్ధి మహాలక్ష్మీ విలాసరసము

చ్యవనప్రాశము

క్షయరోగులకు అమృతోపమానములగు ఔషధములు

చిరకాలము క్షయవ్యాధిచే పీడింపబడుచు శల్యావశిష్టముగ నుండువారలకు నూతనయౌవనమును ఆరోగ్యమును కలిగించును. క్షయ శ్వాసకాసలు ఉబ్బసము కఫముతో కలసి రక్తముపడుట, రక్తహీనత, శరీరకృశత్వము, హృదయదౌర్బల్యము దీర్ఘకాలము నుండి బాధించు మొండిదగ్గులు మొదలగునవి జయించును. బలము, కాంతి శుక్రమును వృద్ధిచేయును.

రెండుఔషధములు కలిపిసేవించవలెను.

నెలకు రు 18—12—0.

స్వర్ణక్రవ్యాదరసము

చిరకాలాజీర్ణములకు మంచిది. కడుపుబ్బరము, శూల, గుల్మము, యకృత్ ప్లీహ వృద్ధులు మొదలగునవి జయించును. బలవర్ధకము తులం రు 4—0—0.

చిరునామా:—వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

పోష్టాఫీసు.—చింతలూరు, ఆలమూరుపోష్టు, తూర్పుగోదావరిజిల్లా

బ్రాంచిలు:—1. కాకినాడ, 2. రాజమండ్రి, 3. పిఠాపురం, 4. అనకాపల్లి, 5. విశాఖపట్టణం, 6. ఏలూరు, 7. అమలాపురం, 8. తుని, 9. రామచంద్రపురం.

☞ ఏలూరు బ్రాంచిలో చికిత్సకులు

వైద్యవిద్వాన్ కూచిభొట్ల వెంకటేశ్వర్లుగారు.

పుట్టుమచ్చలు

పుట్టుమచ్చల గుణతత్వాలు సహేతుకాలుగా చర్చింపబడ్డా యీ పుస్తకంలో. ఈ పుస్తకం చదివి ఇందలి విషయాంశములను అందరునూ గ్రహించుట మంచిది. ఇందులో విశేషాంశము లెన్నియో గలవు.

వెల రు. 1—0—0 మాత్రమే

కొలదిప్రతులే ఉన్నవి. త్వరగా ఆర్డర్లు పంపండి.

చేయి

ఇదియొక అద్భుత సాముద్రిక గ్రంథము. సాముద్రికమున నమ్మకమున్నవారును లేనివారునుకూడ దీనిని చదివి గ్రహించవలసిన అనేకములయిన అంశము లిందు పొందుపరుపబడినవి. చదివి లాభమందవలసిన గ్రంథము.

గ్రంథకర్త పూడిపెద్ది వెంకటరావు

వెల రు. 1—0—0 మాత్రమే

హస్తనిర్మాణం

ఇదియొక ఉత్తమమయిన సాముద్రిక గ్రంథము. దీనిలో హస్తనిర్మాణమునగల విశేషములు, వ్రేళ్లు, వ్రేలి కణుపులు, వ్రేలి మడుపులు, గోళ్లు, హస్తమండలములు, వాని అధిష్ఠానగ్రహములును, వానివాని తత్వములును, గుణములు, ఫలితములు మున్నగునవెన్నియో ఇందు విపులముగ చెప్పబడినవి. చదివి చూడండి.

వెల రు. 1—0—0 మాత్రమే

ఈ మూడు పుస్తకములను ఒకేసారి తెప్పించుకొనువారికి తపాలాఖర్చి లేదు.

For Copies Apply to:—

Pudipeddi Venkata Rao,
Palmist & Occultist
VIZIANAGARAM CITY.
B. N. RY.

ఈ గ్రంథములు రాజమండ్రిలో కళాభివర్ధనీపరిషత్తులోను దొరకును.

సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి * రాజమహేంద్రవరము

నవలలు—నవరసభరితములగు నవలలు—ముచ్చటగూర్చు బొమ్మలతో—ముద్దులొలుకు క్యాలికో బయిండులో—రెండుమాసముల కొక్క చక్కని నవల. నడుమ నడుమ చిన్నచిన్న అనుబంధగ్రంథములు వెలువడుచుండును. చందాదారులకు ప్రవేశరుసుము రు 0–4–0 చందాదారులు ఒకేసారి రు 7–8–0 ను ముందుగా పంపినచో వరుసగా ఆరుపుస్తకములు అన్‌రిజిష్టర్డు పార్సెలుగా పంపుదుము.

ఇంతవరకు వెలువడిన గ్రంథములు

11	ప్రేమసుందరి	1	8	0
12	చోరశిఖామణి	1	8	0
13	లక్ష్మీప్రసాదము	1	8	0
14	హత్యారహస్యము	1	8	0
15	ఫాస్టు (1 భాగము)	1	8	0
16	ఫాస్టు (2 వ భాగము)	1	8	0
17	కుముద్వతి	1	8	0
18	చిన్నకోడలు	1	8	0
19	రహస్యభేదనము	1	8	0
20	సింహగడము	1	8	0
21	మణిహారము	1	8	0
22	మొగలాయీదర్బారు (1 వ భాగము)	1	8	0
23	ఘటనాచక్రము	1	8	0
24	రాజమందరి	1	8	0
25	కుంకుమభరణి	1	8	0
26	జాగిలము	1	8	0
27	మొగలాయీదర్బారు (2 వ భాగము)	1	8	0
28	సరస్వతి	1	8	0
29	ఆనందాభాయి	1	8	0
30	హత్యాన్వేషణము	1	8	0
31	మొగలాయీదర్బారు (3 వ భాగము)	1	8	0
32	గంగ	1	8	0
33	మొగలాయీదర్బారు (4 వ భాగము)	1	8	0
34	కోహినూరు	1	8	0
35	ఆటీన్ మజేలా	1	8	0
36	అపరిచిత	1	8	0
37	అంతఃపురము 1 భా॥	1	8	0
38	అంతఃపురము 2 భా॥	1	8	0
39	అగ్రహారము	1	8	0
40	ఛిన్నహస్తము 1 భా॥	1	8	0
41	ఛిన్నహస్తము 2 భా॥	1	8	0
42	కంకణరహస్యము	1	8	0
43	సంజీవి 1 భా॥	1	8	0
44	సంజీవి 2 భా॥	1	8	0
45	వ్రజరాణి	1	8	0
46	హత్యాభ్రమ	1	8	0
47	కాశీఖండము	1	8	0
48	సేవాశ్రమము 1 భా॥	1	8	0
49	సేవాశ్రమము 2 భా॥	1	8	0
50	దాసీకన్య	1	8	0

అనుబంధములు

1	మృత్యురంగిణి	0	12	0
2	అభాగిని	0	12	0
3	ఛద్మవేషి	0	12	0
4	విదురుని యుపదేశములు	1	0	0
5	కాంచనమాల	1	0	0
6	సీమంతిని	1	0	0
7	సుశీల	1	0	0
8	శశిరేఖ	1	0	0
9	యమునాబాయి	1	0	0
10	శ్యామల	1	0	0
11	కాంతంకథలు (చిన్నకథలు)	1	0	0
12	కాలసర్పి	1	0	0
13	భారతకథాసారం	1	0	0
14	కథాకల్పవల్లి (చిన్నకథలు)	1	0	0
15	అరక్షణీయ	1	0	0
16	మాధవి	1	0	0
17	లలిత	1	0	0
18	పెండ్లిదండ	1	0	0
19	కథావళి	1	0	0
20	నాలుగుకథలు	1	0	0
21	నీతిప్రబోధిక	1	0	0
22	ఆదర్శము 1 భా॥	0	12	0
23	ఉదంకుడు	0	12	0
24	భేతాళకథలు	0	12	0

నాటకములు

1	మార్కండేయ	0	12	0
2	అహల్యాశాపవిమోచనము	0	12	0
3	మీరావారుపతనము	1	0	0
4	వరమాల	1	0	0
5	షాజహాను	1	0	0
6	నూర్జహాను	1	0	0
7	దుర్గాదాసు	1	0	0
8	చంద్రగుప్త	1	0	0
9	దంపతులు	1	0	0
10	విజయవిజయం	1	0	0
11	భక్తకుచేల	1	0	0

ఈ గ్రంథములు రాజమండ్రీలో కళాభివర్ధనీ పరిషత్తులలోను దొరకును.

సరస్వతీ పాకెట్ డిక్షనరీ యొక్క ఒక నమూనా పుట :—

GARMENT 312 GATE

Garment-*n.* మనుష్యులు లోని పైకనిపించు వస్త్రము, బట్ట

Garner-*n.* ధాన్యము నిలువ పోయు కొట్టు; *v. t.* నిలువ పోయు, కూడబెట్టు

Garnet-*n.* కెంపురంగుగల రాయి

Garnish-*v.t.* అలంకరించు; *n.* అలంకారము; *also n.* Garnishment

Garret-*n.* మిద్దెగది

Garreteer-*n.* మిద్దెగదిలో వసించువాడు

Garrison-*n.* కోటలో నుండు రక్షణసేన; *v. t.* రక్షణ సేననుంచు

Garrote (-tte)-*n.* పీక పిసికి చంపుపద్ధతి; ఇట్టి పద్ధతిలో కూడిన శిక్షయను కొరపుమరణ శిక్ష; *v. t.* పీక పిసికి చంపు గొంతుక పిసికి దోచుకొను

Garrulous-*adj.* అధిక ప్రసంగియైన

Garter-*n.* మేజోడు దిగజారకుండ నుంచెడు నాడా; *v. t.* ఇట్టి నాడాతో కట్టు

Gas-*n.* వాయువు; కట్టెకబుర్లు డాబుమాటలు, గప్పాలు; *v. t.* వాయువునకు సమకూర్చు; విషవాయువును వదలిచంపు;

v. i. కట్టెకబుర్లు లేక డాబులు చెప్పు

Gaselier-*n.* పలు వైపుల కొమ్మలుగలిగి వ్రేలాడునట్టి దీపము

Gaseous-*adj.* వాయురూపమున నున్న

Gash-*v. t.* లోతుగ కోయు; *n.* లోతుగ తెగిన పొడవైన గాయము

Gas-light-*n.* వాయు సహాయమున వెలిగెడు కాంతిగల దీపము

Gasp-*v. i. & v. t.* ఊపిరి తీయుటకు నోరు తెరచు; *n.* ఎగఊపిరి

Gasping-*adj.* ఎగ ఊపిరితో నున్న; *n.* ఎగఊపిరి

Gassy-*adj.* వాయుపూర్ణమైన; వాయువువంటి

Gastric-*adj.* కడుపు సం. మైన; Gastric juice జీర్ణద్రవము; జఠరద్రవము

Gastrology-*n.* పాకశాస్త్రము. hence Gastrologist & Gastrologer *n.*

Gastronomy-*n.* రుచులనెరింగించు శాస్త్రము; తిండిపోతుతనము

Gate-*n.* బహిర్ద్వారము;

సరస్వతీ ఇంగ్లీషు-తెనుగు పాకెట్టు డిక్షనరీ

Saraswathi English-Telugu

POCKET DICTIONARY.

సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

క్రౌను కాగితము—665 పేజీలు

సుమారు 17000

ఇంగ్లీషు పదములకు సులభమగు తెలుగు అర్థములు—బాలబాలికలకు మిక్కిలి యుపయోగము.

చక్కని క్యాలికో బైండు.

వెల ప్రతి 1 కి రు 1-8-0

వస్తుగుణ ప్రకాశిక

అచ్చులోనున్నది!

సరస్వతీ పవర్ ప్రెస్ వారి ప్రచురణము, రాజమండ్రి.

మంచిగ్లేజు కాగితము! సొగసైన క్యాలికో బైండు!! పుస్తకములో వస్తుగుణప్రబోధముగల పేజీలు 1000 పైగా నుండును. వెల ప్రతి 1 కి 5-0-0

ఇది సమస్తద్రవ్యగుణములను అసందిగ్ధముగ తెలియజేయు అపూర్వగ్రంథ రాజము. ఆంధ్రవైద్యలోకమునకు, వైద్య తరులకును మిక్కిలి యుపయోగకర మగునటుల బ్రహ్మశ్రీ ఆయుర్వేదభూషణ భిషగ్వర పండిత వీటూరి వాసుదేవ శాస్త్రి, ఏ. యం. ఏ. సి. గారిచే వ్రాయబడినది. ఇందు సందర్భ (గ్రంథ) సన్యములన్నియు నిర్ధారణ చేయబడి ప్రచురింపబడినవి. మూలికాపత్రాదులు, ధాతుద్రవ్యములు చేర్చబడినవి. వస్తువులందలి రసవీర్యవిపాకప్రభావములను గుణములను విడదీసి వస్తు ప్రాధాన్యము నిరూపింపబడెను.

చిత్రమూలము :—చిత్రిక - అగ్ని — Plumbago zeylanica. ఎఱ్ఱని చిత్రమూలము— Plumbago R oea.

స్వరూపము ఇది రమారమి 2 గజముల యెత్తువరకును బెరుగును. ఇది క్షుపజాతిలోనిది. దీని కాండము పొడుగా నుండును. ఆకులు చిన్నచిన్నవై పొకులను బోలి యుండును. వానికంటె కొంచెము గుండ్రముగా నుండును. ఆకులు విడివిడిగా నుండును. దీని కుత్తెనుంవంటి వెన్నులు బయలుదేరును. నక్కెరికాయలవలె నవి బట్టలకు పట్టుకొనును. వేరు పొడవుగను చిదుగగొట్టిన పసుపురంగుగను యుండును. దీనిలో ఎరుపు, తెలుపు, పసుపుపచ్చరంగుల భేదముతో మూడు జాతులు కలవు. పూవుల రంగులబట్టియు, కాండముయొక్క స్వల్పమగు రంగును బట్టియు జాతిని నిర్ణయించుకొనవలయును. దీని యితరాంగములకంటె వేరునకే ప్రాశస్త్యము కలదు.

గుణములు దీనివేరు మిక్కిలి కారపురుచి గలది. వేడిచేయు స్వభావము గలది. విపాకమునకూడ కారపురుచిగనే యుండును. వాతకఫములను పోగొట్టును. వాతోదరమును, గ్రహణీరోగమును, మూలశంకలను నిర్మూలించును. పాండురోగమును, క్షయయును హరించును. క్రిములను, దురదలను బోగొట్టును. ఎర్రచిత్రమూలమునకును, నల్లచిత్రమూలమునకున్న యించుమించుగ నివియే గుణములుకాని కొన్ని విశేషగుణములుకూడ కలవు. ఈ రెండును గూడ రసమును బంధించును. లోహస్వర్ణీకరణమునందుగూడ వాడుదురు. నల్లచిత్రమూలమునకు వెండ్రుకలను నల్లపరుచు గుణముకలదు. పాలలో వేరు వేసిన పాలు నల్లబడునని కూడ చెప్పుదురు. మొత్తమున నీ రెండును అమూల్యద్రవ్యములు.

ప్రయోగములు ఉబ్బులకు :— చిత్రమూలపు ఆకులు తరిగి కూరగా వండిపెట్టిన ఉబ్బులు తగ్గును. (వంగసేన, శోధ. చి.)

గ్రహణికి :—చిత్రమూలము పెద్దములకలయొక్క తోరమును వారముపొడులు స్రవింపజేసి పిమ్మట దానిని దీసి దానికి రెండురెట్లు ఆవునేతిలో కలిపి వాని ఘృతపాకముగా కాచి సేవించిన జఠరదీప్తిని కలిగించి గ్రహణీరోగమును నివారించును.

మేదోరోగమునకు :—చిత్రమూలముయొక్క వేరు చూర్ణము తేనెతో సేవించుచు హితభోజనుడై యున్న మేదోరోగములు హరించును. (వంగసేన, మేదోధికారమున)

శోథకాలునకు :—చిత్రమూలపు వేరు ముద్దగాని, దేవదారుగాని లేక రెండును గాని పైన లేపనము జేసిన గుణకారిగా నుండును.

రసాయనార్థం :—నలుపు మెరుపురంగులు గల చిత్రమూలములలో దేనిని గాని వేరుతీసి నీడను యెండించి చూర్ణమును జేసి ఆచూర్ణమును నేతితోగాని లేక నెయ్యి తేన కలిపిగాని లేక పాలతోగాని అదియును లేనిచో నీళ్లతోగాని యొక మాసముపొడులు సేవించి హితాన్నాశనుడగువా రోగములు లేకుండ నిస్సంశయముగా నూరు సంవత్సరములు జీవించును. మంచినూనెతో తీసుకొనిన దుస్తరమైన వాతములను గూడ హరించును. గోమూత్రముతో సేవించిన అసాధ్య కుష్ఠరోగములును, బొల్లియు నివారణమగును. మజ్జిగతో త్రాగిన మూలశంఖలు మొదలగు గుదరోగము లన్నియు హరించును. (వాగ్భటము 36. అ. ఉ. స్థానము)

మూలశంఖలకు :—చిత్రమూలమును, శొంఠియు కలిపి సీధుమద్యముతో పానము జేసిన మూలశంఖలు హరించును. (చరకము)

కఫకానలకు :—చిత్రమూలపు వేరును, తెల్లబాడిన వేరును బెరడులను మాత్రమే గ్రహించి నీళ్లతో నూరి రసముతీసి పొంగించి దానితో తేన కలిపి యిచ్చిన దారుణములైన కఫకానలు శమించును. చిత్రమూలపు వేరు వంటికి తాకిన నిప్పువలె పుండగును. చితుగని వ్రణములను గాని గ్రంథులనుగాని పుండగుటకై చిత్రమూలమును పైన రాయుదురు. చిత్రమూలము గర్భిణీస్త్రీలకు వాడకూడదు. గర్భస్రావమును గలిగించును. పైన లేపనము చేయుటవలన పక్వముగాని వ్రణములు జమయును, పక్వవ్రణములు చిగురును.

ఆధునికాంధ్రవాఙ్మయము

మా వద్ద నవీనకవుల గ్రంథాలన్నీ దొరకును. రూపాయకు తక్కువ ఖరీదు పుస్తకాలు వి.పి.గా పంపము. పోస్టుఖర్చులు కొనువారే భరించాలి

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

వీరపూజ—చరిత్ర	౦	౧౨
రక్షాబంధనము—డిటెక్టివునవల	౧	౦
శ్మశానవాటిక—డిటెక్టివునవల	౦	౧౨
మిథునానురాగము—చారిత్రకనవల	౧	౦
అనాథబాలిక—సాంసారికనవల	౦	౬
వారకాంత—నాటకము	౦	౧౨
విజయనగరరాజుల కథలు	౦	౨
చిక్కూరురాజులకథలు	౦	౩
ఢిల్లీచక్రవర్తులకథలు	౦	౩
గోల్కొండనవాబులకథలు	౦	౨
శృంఖల—విమర్శగ్రంథము	౦	౧౨

డా. చిలుకూరి నారాయణరావుగారివి

జర్మనీదేశపు విద్యావిధానము	౧	౦
ప్రాచీన విద్యాపీఠములు	౧	౪
అంబ—లేక మెండిశిఖండి—నాటకము	౧	౪
సంస్కృతిలోకోక్తులు	౧	౦
అశ్వత్థామ—అచ్చి—౨ నాటకాలు	౦	౧౨
అశోకుని ధర్మశాసనములు	౨	౦
ఉమర్ ఖయ్యామ్—రుబాయత్	౦	౮
ఉపనిషత్తులు	౦	౬

చింతా దీక్షితులుగారివి

శబరి—కొత్తనాటకము	౧	౦
ఏకాదశి—౧౧ చిన్నకథలు	౦	౧౨
పరిణామవాదము—తిన్నిదర్శనములు	౦	౧౨

గుడిపాటి వేంకటాచలంగారివి

మాకర్మమిట్లా కాళింది	౦	౧౨
బిడ్డలశిక్షణ	౦	౮

నోరి నరసింహశాస్త్రిగారివి

గీతమాలిక	౦	౧౨
సోమనాథ విజయము	౦	౧౨
భాగవతావతరణము	౦	౮

జనమంచి వేంకటరామయ్యగారివి

నవకుసుమాంజలి—ఖండకావ్యసంపుటి	౧	౪
మాలతీమాధవము—నాటకము	౦	౧౨
రాజశేఖరునివిద్ధసాలభంజిక నాటకము	౦	౪

శ్రీపాద కామేశ్వరరావుగారివి

చంద్రగుప్త	నాటకము	౧	౪
భారతరమణి	డిటో	౧	౦
రాణాప్రతాపసింహ	డిటో	౧	౪
శివాజీశీలము	డిటో	౧	౪
లీలావతీసులోచనలు	డిటో	౧	౦
బిల్వమంగళ	డిటో	౧	౦
శ్రీమాధవాచార్యవిద్యారణ్య		౧	౦
చిత్రకృష్ణ	డిటో	౧	౦
ఒకపెగ్గు	డిటో	౧	౦
పునర్వివాహము	డిటో	౧	౦
తగినశాస్తి	డిటో	౧	౦
సంభాజీనిర్యాణము	డిటో	౧	౦
కళాపాహాడ్	డిటో	౧	౦
సాహిత్యమీమాంసవిమర్శగ్రంథము		౧	౮
నాటకవిమర్శ	డిటో	౨	౦
కోతిల్లుడు	ప్రహసనము	౦	౪
పిసినిగొట్టు	డిటో	౦	౪
జగన్నాథమాహాత్మ్యము—ప్రబంధము		౦	౧౨

బరంపురం కళాప్రచారక సమితివారివి

రాయబారము—మొదటిసంపుటము	౧	౦

జయంతీపురం జమీందారుగారివి

భారతదేశపురెట్లు	౦	౧

మల్లంపల్లి సోమశేఖరశర్మగారివి

అమరావతీస్తూపము	౦	౧౨

విశ్వనాథ సత్యనారాయణగారివి

వేనరాజు	౧	౦
అనార్కలీ	౧	౦
కిన్నెరసానిపాటలు	౧	౦
ఆంధ్రప్రశస్తి	౧	౦
ఏకవీర	౧	౦

మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారివి

పాలవెల్లి	౦	౮
తేనెపట్టు	౦	౮
ఉదంకుడు	౦	౧౨
విరిసెజ్జ	౦	౮

పూలతోట గ్రంథమాలవారివి

వేయిస్తంభాలగుడి శాసనము	౨	౦
మల్లికార్జునరావు, సాంఘికనవల	౦	౧౦

ఉగవల్లి వేంకటశివరావుగారివి

ఇంగ్లీషుతెనుగుపారిభాషికఘంటువు	౨	౮
అధినివేశస్వరాజ్యం (సాద్యాప్రతి)	౦	౮
సహకారవసునిలయోద్యమము	౧	౦
భారతదేశస్థితిగతులు	౦	౨

బసవరాజు అప్పారావుగారివి

గీతములు	౦	౮

విజ్ఞానచంద్రికామండలివారివి

లక్ష్మణరాయవ్యాసావళి ౧ భాగము	౨	౦
కృత్తశాస్త్రము	౨	౪
పాతాళభైరవి	౧	౪
రాయమూరుయుద్ధం	౧	౪
కందుకూరి వీరేశలింగంపంతులుగారి స్వీయచరిత్ర ౨ వ భాగము	౧	౧౦
అమెరికాసంయుక్తరాష్ట్రాలు	౧	౮
అల్లాహో అక్బరు	౧	౧౪
దక్షిణాఫ్రికా	౨	౦
హిందూమహాయుగము	౧	౪
హైందవచక్రవర్తుల జీవితములు	౦	౪
తురుష్క—ప్రజాస్వామికము	౧	౦

మారేపల్లి రామచంద్రశాస్త్రిగారివి

బిల్హణీయం	౦	౮
పారిజాతాపహరణం	౦	౮
కథారత్నాకరం	౦	౧౦

సీరము సుభద్రయాంబగారివి

సురుచీవిజయము	౦	౮

పురాణం సూరిశాస్త్రిగారివి

నాట్యోత్పలము	౧	౦
నాట్యాలోకము	౧	౦
విమర్శపారిజాతము	౧	౦
ఆంధ్రనాటకసంస్కరణము	౦	౪

కలయువారు : కలాభివర్ధని పరిషత్తు. కలబరగి వారి యింట్లో, ఇన్నీసుపేట రాజమండ్రి అని రాసికోవాలి.

రాజమహేంద్రవరం : శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి సరస్వతీ పవర్ ప్రెస్ నందు ముద్రితమై
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపబడినది. ౯౨౦౫—౧౯౩౫

విన్నపము.

శయా,

ఈ సంచికతో తమ చందా ముగిసినది. తమ సాయం ప్రబుద్ధాంధ్ర నిశ్చింతగా వొక సంవత్సరం గడిపింది. వొక సంవత్సరం చందా యిచ్చి పత్రికను పోషించ తున్నాను.

ద్ధాంధ్ర ఆఫీసు,
రాజమండ్రి.

ఇట్లు,
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి.

శ్రీ కృష్ణాప్రెస్, రాజమండ్రి.